RNI:TGTEL/25/A1032

ప్రత్యక్ష

# ప్రజా గొంతుక

తెలుగు దినపత్రిక

ఎడిటర్: గుండ రాజు      చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ

RNI:TGTEL/25/A1032

ప్రత్యక్ష

ప్రజా గొంతుక

తెలుగు దినపత్రిక

ఎడిటర్: గుండ రాజు      చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ

విలేకరులు కావలెను

తెలుగు పత్రిక రంగంలో మరో సంచలనం

వినూత్న రీతిలో వెలువడుతు విశేష ఆదరణ పొందుతున్న ప్రత్యక్ష ప్రజా గొంతుక (RNI:TGTEL/25/A1032) తెలుగు దినపత్రిక మరియు ప్రజా గొంతుక ఛానల్ కు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో పనిచేయుటకు జిల్లాలో జిల్లాల వారీగా స్టాప్ రిపోర్టర్లు, నియోజకవర్గాల వారి గా ఆర్సి ఇన్చార్జులు, మండలల వారీగా విలేకరులు కావలెను.



Cell: 9948686969 ,96763 33440

తెలంగాణ/ ఆంధ్రప్రదేశ్ సంపుటి: 01 సంచిక: 35 పేజీలు: 08 ఆదివారం 20 జూలై 2025

# స్వచ్ఛాంధ్రతోనే స్వర్ణాంధ్ర సాధ్యం




ప్రజా గొంతుక డెస్క్ దేశానికంతా పవిత్ర పుణ్యక్షేత్రమైన తిరుపతి స్వచ్ఛతలో కూడా దేశానికి ఆదర్శం కావాలని రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు పిలుపునిచ్చారు. శనివారం మధ్యాహ్నం తిరుపతి పోలీస్ పెరేడ్ గ్రౌండ్స్‌లో స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర ప్రజా వేదికలో మాట్లాడుతూ, ఇటీవల కేంద్ర ప్రభుత్వం సూపర్ సిటీస్ కేటగిరీలో తిరుపతికి ఉత్తమ అవార్డు ప్రకటించిన విషయాన్ని గుర్తు చేశారు. దేశం నలుమూలల నుంచే కాకుండా ఇతర దేశాల నుంచీ కూడా భక్తులు శ్రీవారి దర్శనం కోసం తిరుపతి వస్తున్న నేపథ్యంలో నగరంలో పరిశుభ్రత ప్రతిఫలించాలని సూచించారు



## పదేళ్లు తానే సీఎం అని చెప్పడం సరికాదు

ప్రజా గొంతుక డెస్క్ సీఎం రేవంత్‌రెడ్డి వ్యాఖ్యలపై ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి 'ఎక్స్'లో పోస్టు చేశారు. "పదేళ్లు తానే సీఎం అని రేవంత్ చెప్పడం కాంగ్రెస్ విధానాలకు వ్యతిరేకంజాతీయ పార్టీ అయిన కాంగ్రెస్‌లో అధిష్ఠానం ఆదేశాలతోనే ఎన్నిక ఉంటుంది. తెలంగాణలోని పార్టీని వ్యక్తిగత సామ్రాజ్యంగా మార్చుకునే ప్రయత్నాలు సహించం. నిఖార్సయిన నేతలు, కార్యకర్తలు ఎవరూ ఇలాంటివి సహించరు" అని రాజగోపాల్‌రెడ్డి పేర్కొన్నారు




## డేటా కాదు... తెలంగాణ మెగా హెల్త్ చెకప్

ప్రజా గొంతుక డెస్క్ రాష్ట్రంలో జరిగిన కులగణన కేవలం డేటా సేకరణ కాదని.. ఇది తెలంగాణ మెగా హెల్త్ చెకప్‌గా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అభివర్ణించారు. రాష్ట్రంలో బీసీల అభ్యున్నతికి, సామాజిక న్యాయం అమలు చేసేందుకు కులగణన ఉపయోగపడుతుందన్నారు.కులగణనపై సుప్రీంకోర్టు విశ్రాంత న్యాయమూర్తి జస్టిస్ సుదర్శన్ రెడ్డి నేతృత్వంలోని నిపుణుల కమిటీ ఎంసీహెచ్ఆర్‌డీలో సీఎం రేవంత్‌రెడ్డితో సమావేశమైంది. 300 పేజీల నివేదికను ప్రభుత్వానికి సమర్పించింది. కులాల వారీగా వెనుకబాటుతనాన్ని విశ్లేషించిన కమిటీ.. కొత్త పాలసీలతో పాటు ప్రస్తుత విధానాలను మెరుగుపరిచేందుకు అవసరమైన సూచనలను నివేదికలో పొందుపర్చింది. కమిటీ సూచనలపై కేబినెట్‌లో చర్చించి ప్రభుత్వం నిర్ణయాలు తీసుకోనుంది.

# టీ కేర్ ఫుల్ కొడకా..

ప్రజా గొంతుక డెస్క్ ఈటల వ్యాఖ్యలు మరో ఎంపీని ఉద్దేశించే అని పార్టీతో పాటు రాజకీయ వర్గాల్లో గుసగుసలు వినిపిస్తున్నాయి. 'ఎవడో సైకో, శాడిస్ట్, వాడు మనిషో, పశువో.. నాపై దుష్ప్రచారం చేస్తున్నాడు' అని తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. 'మేం శత్రువులతో కొట్లాడతాం. కానీ కడుపులో కత్తులు పెట్టుకొని కౌగిలించుకునే సంస్కృతి మా రక్తంలో లేదు కొడకల్లారా.. అంటూ ఘాటు వ్యాఖ్యలు చేశారు. సోషల్ మీడియాలో తనపై ఏమేమీ పోస్టులు పెట్టి రెచ్చగొడుతున్నారో మొత్తం వివరాలను అధిష్ఠానానికి పంపుతా అని హెచ్చరించారు. పార్టీలో ఇలాంటి వాటిని అరికట్టకపోతే నష్టపోయేది ఎవరో అర్థం చేసుకోవాలని కోరారు.



## వైసీపీ ఎంపీ మిథున్ రెడ్డి అరెస్ట్..




ప్రజా గొంతుక డెస్క్ విచారణ అనంతరం సిట్ అధికారులు మిథున్ రెడ్డికి నోటీసులు ఇచ్చి మరీ సిట్ అధికారులు అరెస్ట్ చేసినట్లు ప్రకటించారు. మరోవైపు మిథున్ రెడ్డి అరెస్ట్ పై పోలీసులు కుటుంబ సభ్యులకు సమాచారం ఇచ్చారు.మరోవైపు సిట్ అధికారులు 7 గంటల పాటు మిథున్ రెడ్డిని విచారించారు.

# కాజీపేటలో మెట్రో బోగీలు



ప్రజా గొంతుక డెస్క్ తెలంగాణ ప్రజల చిరకాల కలను నెరవేరుస్తూ ప్రధాని నరేంద్ర మోదీ కాజీపేటలో బహుళ రైల్వే ఉత్పత్తి కేంద్రాన్ని ఏర్పాటు చేశారని రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ్ అన్నారు. కాజీపేటలో నిర్మిస్తున్న రైల్వే మ్యానుఫాక్చరింగ్ యూనిట్‌ను మరో కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డితో కలిసి శనివారం ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా వైష్ణవ్ మాట్లాడుతూ, రూ.521 కోట్లతో నిర్మిస్తున్న ఈ ఫ్యాక్టరీలో 2026 మార్చి నాటికి ఉత్పత్తి మొదలవుతుందని చెప్పారు. కాజీపేట యూనిట్‌ను కేవలం రైల్వే కోచ్‌ల తయారీకి మాత్రమే పరిమితం చేయబోవడం లేదని ప్రకటించారు. ఇక్కడ మెట్రో రైళ్ల బోగీలను కూడా తయారు చేయనున్నట్లు చెప్పారు. అంతేకాకుండా ఇంజన్లు, వ్యాగన్లు కూడా తయారు చేస్తారన్నారు. వాటికి సంబంధించిన డిజైన్ల రూపకల్పన కూడా ఇక్కడే జరుగుతుందని వెల్లడించారు. వందే భారత్ రైళ్లను కూడా ఇక్కడే తయారు చేసే అంశాన్ని పరిశీలిస్తున్నామని ప్రకటించారు.

## నదిలో మునిగిన టూరిస్టుల పడవ.. 34 మంది మృతి



ప్రజా గొంతుక డెస్క్ వియత్నాంలో ఘోర ప్రమాదం జరిగింది. నదిలో టూరిస్టులతో వెళ్తున్న పడవ ప్రమాదవశాత్తూ బోల్తా పడింది. ఈ ప్రమాదంలో 34 మంది మరణించారు. మరో 8మంది గల్లంతయ్యారు. 11 మందిని రక్షించినట్లు స్థానిక అధికారులు తెలిపారు. అయితే మృతుల్లో దాదాపు 20 మంది చిన్నారులు ఉండటం మరింత విషాదాన్ని మిగిల్చింది. వీళ్లంతా ప్రముఖ పర్యటక ప్రాంతమైన హా లాంగ్ బేకు వెళ్లాలని బయల్దేరారు. పడవ ప్రారంభం అయిన సమయంలో 48 మంది టూరిస్టులు ఉన్నారు. ఐదుగురు ఆపరేటర్లు ఉన్నారు.

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ



# స్థానిక సంస్థల ఎన్నికల్లో బి ఆర్ ఎస్ పార్టీ మెజారిటీ స్థానాలు కైవసం చేసుకుంటుంది..

## బి ఆర్ ఎస్ పార్టీ జిల్లా నాయకుడు అంబటి అర్జున్



ప్రజా గొంతుక//నర్సాపూర్//హత్నూర//రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో బి ఆర్ ఎస్ పార్టీ హత్నూర మండలం లోని ఎంపీటీసీ, జడ్పీటీసీ ,సర్పంచి ల స్థానాలలో మెజారిటీ స్థానాలు కైవసం చేసుకుంటుందని బి ఆర్ ఎస్ పార్టీ జిల్లా నాయకుడు అంబటి అర్జున్ ధీమా వ్యక్తంచేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికలు ఎప్పుడు వచ్చినా ఎదుర్కోవడానికి సిద్ధంగా ఉండాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు .ప్రతి కార్యకర్త ఎన్నికల్లో సైనికుల్లా పనిచేసి సర్పంచి,ఎంపీటీసీ, జడ్పీటీసీ లలో మెజారిటీ స్థానాలను గెలుచుకోవాలని ఆయన కార్యకర్తలకు సూచించారు. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం పై ప్రజలకు నమ్మకం పోయిందన్నారు .రానున్న కాలం మనదేనని ఆశాభావం వ్యక్తంచేశారు ..గత బి ఆర్ ఎస్ పదేళ్ల పరిపాలనలో రాష్ట్రాన్ని కెసిఅర్ అన్ని రంగాల్లో అభివృద్ధి చేశారన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చి 18నెలలు గడచ్చినప్పటికి అభివృద్ధి ఎక్కడవేసిన గొంగళి అక్కడే అన్న చందంగా ఉందన్నారు. అభివృద్ధిలో మాత్రం శూన్యం అన్నారు.ఎన్నికల సమయంలో ప్రజలకు అబద్ధాలు చెప్పి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఆరు గ్యారంటీ ల పేరిట ప్రజలను మోసం చేసిందని, ,రైతులకు రైతు భరోసా ఇవ్వకుండా నానా ఇబ్బందులకు గురిచేసిందని ఆయన మండి పడ్డారు.,రుణ మాఫీ చేస్తామని చెప్పి ఇప్పటికీ పూర్తిస్థాయి లో రుణ మాఫీ పూర్తి చేయలేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. కావున ఏది ఏమైనా రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో మెజారిటీ స్థానాలు గెలుచుకుని సత్తా చాటాలని కార్యకర్తలను కోరారు.



## శ్రీ తిమ్మప్ప స్వామిని దర్శించుకున్న నూతన ఎంపీడీవో సాయి ప్రకాష్

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/జూలై 19 (మల్దకల్)జోగులాంబ గద్వాల జిల్లా మల్దకల్ మండల కేంద్రంలో ఆదిశిలా క్షేత్రం శ్రీశ్రీశ్రీ స్వయంభు లక్ష్మీ వెంకటేశ్వర స్వామి దేవాలయాన్ని శనివారం మల్దకల్ మండలం నూతన ఎంపీడీవో ఎస్ సాయి ప్రకాష్ దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈఓ సత్య చంద్రారెడ్డి ఆయనకు స్వాగతం పలికి దేవాలయంలో అర్చనలు నిర్వహించి అనంతరం స్వామివారి తీర్థప్రసాదాలు, శేష వస్త్రం బహుకరించారు. వీరి వెంట సీనియర్ అసిస్టెంట్ సూర్య ప్రకాష్ రెడ్డి పాల్గొన్నారు.



## శాకాంబరి మాత అలంకరణలో సరస్వతి మాత దర్శనం.

శివంపేట.ప్రజా గొంతుక న్యూస్, జూలై 19: మెదక్ జిల్లా. శివంపేట మండలం, చిన్నగొట్టి ముక్కుల గ్రామ సమీపంలోని గల ప్రముఖ ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన చాకరి మెట్ల శ్రీ సహకార ఆంజనేయ స్వామి దేవాలయం వద్ద ఆషాడ మాసం ఆఖరి శనివారం పురస్కరించుకొని ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది. శ్రీ సహకార ఆంజనేయ స్వామి ఆలయం వద్ద వెలిసిన శ్రీ సరస్వతి అమ్మవారిని శాకాంబరి రూపంలో అలంకరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ వ్యవస్థాపక చైర్మన్ వెంకటేశ్వర శర్మ, ఈవో శ్రీనివాస్, ఆలయ అర్చకులు, సిబ్బంది, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని అమ్మవారిని దర్శనం చేసుకున్నారు



## క్రాంతి నగర్ కాలనీలో సీఐ సతీష్ కుమార్ పర్యటన

శ్రీ గోదాదేవి పద్మావతి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి వారిని దర్శించుకున్న సీఐ....

ప్రజా గొంతుక న్యూస్/బాచుపల్లి/తెలంగాణ క్రైమ్ బ్యూరో చీఫ్ పెల్లి మెల్లి సురేష్ .... క్రాంతి నగర్ కాలనీ చైర్మన్ కొలను హనుమంత్ రెడ్డి,ఒకటవ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రాజి రెడ్డి, మరియు కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యుల ఆహ్వానం మేరకు బాచుపల్లి పోలీస్ స్టేషన్లో నూతనంగా బాధ్యతలు తీసుకున్న సీఐ సతీష్ కుమార్ గారు క్రాంతి నగర్ కాలనీలో పర్యటించారు. కాలనీలో పలు సమస్యలపై కాలనీ వాసుల్ని అడిగి తెలుసుకున్నారు.పోలీస్ శాఖ ద్వారా ఎటువంటి సమస్యలు ఉన్న పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు.అనంతరం కాలనీలో కొలువైన శ్రీ గోదాదేవి పద్మావతి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి వారిని దర్శించుకున్నారు అర్చకులు స్వామివారి తీర్థప్రసాదాలతో పాటు ఆశీర్వచనాలు అందించడం జరిగింది.ఈ కార్యక్రమంలో కాలనీ వైస్ ఛైర్మెన్ %+ఌ% రెడ్డి,జనరల్ సెక్రెటరీ నవీన్ కుమార్,ఒకటవ డివిజన్ యూత్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ గంజి ప్రభాకర్,క్రాంతి నగర్ కాలనీ ప్రెసిడెంట్ బుగ్గారెడ్డి,వైస్ ప్రెసిడెంట్ రాఘవేందర్ రెడ్డి,శ్రీధర్,అఖిల్, సాగర్ రెడ్డి,ఆకాష్ రెడ్డి,అనీవేష్ రెడ్డి,నరేష్ ,శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు



## ఆర్థిక సహాయం అందజేసిన పబ్బ మహేష్ గుప్తా,రమాకాంత్ రెడ్డి.

శివంపేట.ప్రజా గొంతుక న్యూస్, జులై 19: మెదక్ జిల్లా.శివంపేట మండలం, రూప్ల తండాలో జరుపుల ఓబ్య లావణ్య దంపతుల కుమారుడు నితిన్ వీధి కుక్కల దాడికి మృతిచెందగా ఆ కుటుంబాన్ని పరామర్శించిన ప్రముఖ సంఘ సేవకులు మండల తాజా మాజీ జెడ్పిటిసి పబ్బ మహేష్ గుప్త 10,000 వేల రూపాయలు,అలాగే మండల వైస్ ఎంపీపీ రమాకాంత్ రెడ్డి 5,000 వేల రూపాయలు నితున్ కుటుంబాని అందజేశారు. ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా జిల్లా ఉన్నతాధికారులు పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో సగు చర్యలు తీసుకోవాలని, బాలుని కుటుంబాని ప్రభుత్వం విధాల ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మాలోత్ రూప్ల,మాలోత్ రాము,మాలోత్ వినోద్, మూడవత్ నర్సింగ్,జర్పుల రాజేందర్,మరియు తాండవాసులు తదితరులు పాల్గొన్నారు.



## కొత్త రేషన్ కార్డుల పంపిణీ

ప్రజా గొంతుక న్యూస్ ఉమ్మడి జిల్లా బ్యూరో మామిడాల రవీందర్ మంచిర్యాల జిల్లా శనివారం రామకృష్ణాపూర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో పట్టణ అధ్యక్షుడు పల్లె రాజు అధ్యక్షతన మీడియా సమావేశం నిర్వహించినారు ఈ సందర్భంగా టీపీసీసీ మాజీ ప్రధాన కార్యదర్శి రఘునాధ రెడ్డి మాట్లాడుతూ కొత్త రేషన్ కార్డులు కార్మిక శాఖ మంత్రి, చెన్నూర్ ఎమ్మెల్యే వివేక్ వెంకట స్వామి చేతుల మీదుగా మందమర్రి పట్టణంలోని సాయిమిత్ర గార్డెన్స్ లో పంపిణీ జరుగుతుంది అని అలాగే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వంలో పేదలకు సన్న బియ్యం పంపిణీ, 500 రూపాయలకు గ్యాస్, 200 యూనిట్ల ఉచిత కరెంటు లాంటి పథకాల అమలుకు రేషన్ కార్డు ప్రామిణికమైనదిగా గుర్తించి అర్హులకు నూతన రేషన్ కార్డులు ఇచ్చే బృహత్ పథకాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తుందని ఇస్తుందని,వీటితో పేద బడుగు బలహీన వర్గాల ప్రజలకు ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలు సులువుగా అందించటం వీలవుతుందని తెలియజేశారు.రామకృష్ణాపూర్ క్యాతనపల్లి మున్సిపాలిటీలో సుమారు 1500 కొత్త రేషన్ కార్డులు అప్రూవయ్యాయని, తొలి విడతగా సుమారు 650 నూతన రేషన్ కార్డులను మంత్రి సోమవారం లబ్ధిదారులకు అందించడం జరుగుతుందని. మున్సిపాలిటీలో అభివృద్ధి కార్యక్రమాలకు వివేక్ వెంకటస్వామి విశేషమైన కృషి చేస్తున్నారని కొనియాడారు. మున్సిపాలిటీలో ఎలాంటి సమస్యలు ఉన్న ఎమ్మెల్యే దృష్టికి,అధికారులు దృష్టికి తెలియజేసే విధంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు కృషి చేస్తారని, తమ దృష్టికి తీసుకురావాల్సింది గా ఈ సందర్భంగా తెలియజేసారు.ఈ సమావేశంలో కాంగ్రెస్ నాయకులు గాండ్ల సమ్మయ్య, పుల్లూరి కళ్యాణ్,గండి కుమార్ గౌడ్,కట్ల రమేష్,కుర్మ సురేందర్, సంఘ రవి, వెంకట్ రెడ్డి, వీరాస్వామి,రవీందర్, రామ కృష్ణ, రాంసాయి,లచ్చులు, గుర్రం శ్రీనివాస్,నగేష్,కుర్మ సిద్దార్థ్, హరిప్రసాద్, భాస్కర్,తేజ, సాయి,మహిళా నాయకురాళ్లు పుష్ప, రాజేశ్వరి,సునీత తదితరులు పాల్గొన్నారు.



## కుత్బుల్లాపూర్ ప్రజల సంక్షేమానికై ఎల్లవేళలా కృషిచేస్తా -ఎమ్మెల్యే కెపి.వివేకానంద్

ప్రజా గొంతుక కుత్బుల్లాపూర్కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పేట్ బషీరాబాద్ లోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గానికి చెందిన పలువురు ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, సంక్షేమ సంఘాల సభ్యులు, మహిళా నాయకురాలు, కార్యకర్తలు, అభిమానులు బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ను కలిసి పలు ఆహ్వానాలు, వినతులు అందజేయగా సానుకూలంగా స్పందించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.... ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా, గత పన్నెండేళ్ల కాలంలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గ అభివృద్దే లక్ష్యంగా కోట్లాది రూపాయల నిధులతో అభివృద్ధి పరుస్తూ ప్రజలకు అందుబాటులో ఉంటూ పనిచేస్తున్నామన్నారు.



## పలు ఆహ్వానాలు, వినతిపత్రాలు స్వీకరించిన మాజీ ఎమ్మెల్యే

ప్రజా గొంతుక కుత్బుల్లాపూర్కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని షాపూర్ నగర్ లో మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ తన నివాసం వద్ద నియోజకవర్గం ప్రజలలు,నాయకుల నుండి వచ్చిన పలు ఆహ్వానాలు, వినతిపత్రాలు స్వీకరించారు.అనంతరం ఈనెల 26వ రోజున కొంపల్లి పట్టణంలో హాస్పిటల్ ప్రారంభోత్సవానికి ముఖ్యఅతిథిగా ఆహ్వానించారు.131 కుత్బుల్లాపూర్ డివిజన్, గణేష్ నగర్ టెంపుల్ నూతన కార్యవర్గాన్ని శాలువాతో సత్కారించి అభినందించారు.నియోజకవర్గంలో రేపు నిర్వహించబోయే బోనాల పండుగకు ముఖ్యతిథిగా హాజరువ్వాలని పలు ఆహ్వానాలు అందజేశారు.బతుకమ్మ బండ అభివృద్ధికి మరింత సహకరించాలని ఆయ బస్తివాసులు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా కూన శ్రీశైలం గౌడ్ ఆహ్వానాలు,వినతిపత్రాలు స్వీకరించి సానుకూలంగా స్పందించారు.ఈ కార్యక్రమంలో నియోజకవర్గం ప్రజలు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులతో పాటు తదితరులు పాల్గొన్నారు.

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ





## అభివృద్ధి పనులకోసం మంత్రి శ్రీధర్ బాబు, అధికారులతో కాంగ్రెస్ నాయకులు

ప్రజా గొంతుక  కుత్బుల్లాపూర్మియాపూర్ నుండి గండిమైసమ్మ వరకు 6 లైన్ల రోడ్డు విస్తరణ, బాచుపల్లి ఫ్లై ఓవర్ మల్లంపేట్ ఎగ్జిట్ ఓ ఆర్ ఆర్ నుండి బాచుపల్లి వరకు రోడ్డు విస్తరణ, కొంపల్లి నుండి బహదురుపల్లి , గండిమైసమ్మ నుండి బాచుపల్లి వెళ్లే రహదారిలో 1.5 కి మీ రోడ్డు ఫారెస్ట్ ని అనుకోని ఉండడం వలన ఫారెస్ట్ సంబందించిన అనుమతుల గురించి నిన్న మినిస్టర్ ఛాంబర్ లో తెలంగాణ రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబుతో సమావేశంలో మినిస్టర్ సదురు ఫారెస్ట్ అధికారులతో మాట్లాడి ప్రణాళిక రూపొందించి జులై నెల ఆఖరి లోపు పనులు పూర్తిచేసుకోని సెప్టెంబర్ లో ప్రారంభించాలని సూచించారు. అదే విదంగా జీడిమెట్ల నుండి షాపూర్ వెళ్లే పైప్ లైన్ రహదారి లో షీల్డ్ బ్రిడ్జి పనులు త్వరగా పూర్తిచేయాలని జిల్లా కలెక్టర్, జి హెచ్ ఎమ్ సీ అండ్ హెచ్ ఎమ్ డి ఏ కమిషనర్లతో, రెవిన్యూ డివిజినల్ అండ్ జోనల్ కమీషనర్ ఆఫీసర్లతో తహసీల్దార్ లకు తెలిపారు. ఈ కార్యక్రమంలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి, మల్కాజ్గిరి నియోజకవర్గ ఇంచార్జి మైనంపల్లి హనుమంత్ రావు, మాజీ టీపీసీసీ ప్రధాన కార్యదర్శి నర్సరెడ్డి భూపతి రెడ్డి, మేడ్చల్ నియోజకవర్గ ఇంచార్జి వజ్రేష్ యాదవ్, ఉప్పల్ నియోజకవర్గ ఇంచార్జి పరమేష్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే శ్రీశైలం గౌడ్, మేడ్చల్ - మల్కాజ్గిరి జిల్లా గ్రంథాలయ చైర్మన్ బొంగునూరి శ్రీనివాస్ రెడ్డి సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా అంగరంగ వైభవంగాబోనాల పండుగ వేడుకలు

ఆకట్టుకున్న చిన్నారుల నృత్యాలు పోతురాజుల అలంకరణ

సాంస్కృతి సాంప్రదాయాలకు ప్రతిక బోనాల పండుగ పాఠశాల కరస్పాండెంట్ కె ఎస్ బెన్ని సార్



ప్రజా గొంతుక న్యూస్ / జమ్మికుంట ప్రతినిధి/ రాజు యాదవ్

జమ్మికుంట మండలం కేరళ పాఠశాలలోతెలంగాణ సాంస్కృతి సాంప్రదాయాలకు ప్రతీకగా బోనాల పండుగ జరుపుకుంటారని ఈ పండుగకు చాలా విశిష్టత ఉన్నదని కేరళ పాఠశాల కరస్పాండెంట్ చైర్మన్ కే ఎస్ బెన్ని సార్ అన్నారు జమ్మికుంట పట్టణంలో కేరళ పాఠశాలలో ఆషాడ మాసం చివరి శనివారం సందర్భంగా అత్యంత భక్తి శ్రద్ధలతో వేడుకగా నిర్వహించిన బోనాల జాతర కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరై కేరళ పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు కే ఎస్ జాలి మేడం జ్యోతి ప్రజ్వలన చేసి ఉత్సవాలను ప్రారంభించారు ప్రత్యేక మట్టికుండలో వండిన బోనాన్ని అమ్మవారికి సమర్పించి మొక్కులు చెల్లించారు ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ కే ఎస్ బెన్నీసార్ మాట్లాడుతూ ఇలాంటి సాంస్కృతి కార్యక్రమాలు విద్యార్థుల్లో సృజనాత్మక పెంపొందించడంలో మన సాంప్రదాయాలను నిలుపుకోవడంలో కీలకపాత్ర వహిస్తాయి బోనాల పండుగ అత్యంత ప్రతికారమైనదని అన్నారు తెలంగాణ రాష్ట్రంలో ఎన్నో తరాల నుండి అవలంబిస్తున్న ఈ ఘనమైనటువంటి సాంప్రదాయం ఇటువంటి లోటు పాటు లేకుండా కొనసాగించడం చాలా శుభపరిణామం అని పేర్కొన్నారు బోనాల ఉత్సవాలు కేవలం పల్లెలోనే కాకుండా నేటి కాలంలో ప్రపంచవ్యాప్తంగా దేశ విదేశాల్లో సైతం బోనాల పండుగను ఉత్సవంగా నిర్వహిస్తూ అమ్మవారికి బోనాలు సమర్పించి ఆప్యాయతలను చూపిస్తూన్నారని అన్నారు బోనాల పండుగ ఉత్సవాలు వైభవంగా జరుపుకోవడం మన సాంప్రదాయాన్ని సాగించడం తెలంగాణ రాష్ట్రానికి ప్రత్యేకతనని అన్నారు విద్యార్థులు ప్రదర్శించినటువంటి బోనాల పాటలు ఇలాంటి సాంస్కృతిక కార్యక్రమాలు విద్యార్థుల్లో సృజనాత్మకను పెంపొందించడంలో మన సాంప్రదాయాలు నిలుపుకోవడంలో కీలకపాత్ర వహిస్తుందని కే ఎస్ బెన్నీసార్ పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ ఉపాధ్యాయురాలు ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు





## సమాజ హితం కోసమే పోలీసు వ్యవస్థ...

నో బ్యాగ్ డే సందర్భంగా పాపన్నపేట ఎస్సై శ్రీనివాస్ గౌడ్..

ప్రజాగొంతుక (పాపన్నపేట,జులై 19)పోలీసు వ్యవస్థ అనేది సమాజం హితం కోసం పనిచేస్తుందని పాపన్నపేట ఎస్సై సారా శ్రీనివాస్ గౌడ్ పేర్కొన్నారు. శనివారం నో బ్యాగ్ డే పురస్కరించుకొని పాపన్నపేట ఉన్నత పాఠశాల విద్యార్థులు స్థానిక పోలీస్ స్టేషన్ సందర్శించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు ఎస్ఐ తో పాటు పోలీస్ సిబ్బంది సాదరంగా ఆహ్వానించారు. అనంతరం ఎస్సై శ్రీనివాస్ గౌడ్ పోలీస్ స్టేషన్ కు సంబంధించిన అన్ని విభాగాల గురించి, వారి విధుల గురించి వివరించారు. పిర్యాదుదారులు వస్తే ఎలా వ్యవహరిస్తారు , ఎస్సై విధులు ఎన్ని రకాలుగా ఉంటాయి ,పోలీస్ వ్యవస్థ సమాజం కోసం ఎలా పని చేస్తుంది తదితర విషయాల గురించే కాకుండా సైబర్ నేరాల నుండి ఎలా రక్షించు కోవాలి, రోడ్డు ప్రమాదాల పాడిన పడకుండా ఏలాంటి జాగ్రత్తలు పాటించాలి తదితర విషయాలపై విద్యార్థులకు క్షుణ్ణంగా అర్థమయ్యే రీతిలో వివరించారు ఈ కార్యక్రమంలో ఇన్చార్జి హెచ్ఎం వెంకటేశం ఉపాధ్యాయులు , అంజా గౌడ్ , ప్రవీణ్, భట్టు నాగరాజు ,నింగప్ప ,మోహన్ రావు ,రమేష్ , శ్రీహరి , శ్రవణ్ , పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు

## వచ్చే ఎన్నికల్లో పోటీకి సిద్ధం ఆరు గ్యారంటీలను ప్రభుత్వం వెంటనే అమలు చేయాలి



ప్రజా గొంతుక న్యూస్ ఉమ్మడి జిల్లా బ్యూరో మామిడాల రవీందర్మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి పట్టణంలో శనివారం సిపిఐ కార్యాలయంలో బెల్లంపల్లి మండల సిపిఐ పార్టీ కౌన్సిల్ సమావేశం జిల్లా సమితి సభ్యులు మేకల రాజేశం అధ్యక్షతన నిర్వహించినారు ముఖ్య అతిథిగా సిపిఐ జిల్లా కార్యదర్శి రామడుగు లక్ష్మణ్ హాజరైనారు రెండవసారి జిల్లా కార్యదర్శిగా ఎన్నికైన సందర్భంగా మండల పార్టీ నాయకులు ఆయనను ఘనంగా సన్మానించినారు అనంతరం రామడుగు లక్ష్మణ్ మాట్లాడుతూ రాబోయే స్థానిక ఎన్నికల్లో పోటీ చేయడానికి సిపిఐ పార్టీ శ్రేణులు సిద్ధంగా ఉండాలని కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో ఇచ్చిన ఆరు గ్యారెంటీలను అమలు చేయాలని పేర్కొన్నారు గత నెలలో జరిగిన జిల్లా మహాసభలలో చేసిన తీర్మానాలను పార్టీ శ్రేణులకు వివరించినారు బెల్లంపల్లి నియోజకవర్గంలో ఉన్నటువంటి పాలిటెక్నిక్ కాలేజీని అప్ గ్రేడ్ చేసి విద్యార్థులకు అన్ని కోర్సులను అందుబాటులోకి తేవాలని నర్సింగ్ కాలేజీ ఏర్పాటు చేయాలని బస్ డిపో ఏర్పాటు చేయాలని పోడు భూములకు పట్టాలి ఇవ్వాలని పండించిన పంటకు గిట్టుబాటు ధర కల్పించాలని నూతన బొగ్గు బావలను తీసుకొచ్చి నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలని ప్రాణహిత చేవెళ్ల ప్రాజెక్టును వద్ద నిర్మించి జిల్లాకు తాగునీరు సాగునీరు అందించాలని కగార్ ఆపరేషన్ నిలిపివేసి మావోయిస్టులతో శాంతి చర్చలు జరపాలని అర్హులైన వారికి ఇందిరమ్మ ఇల్లు ఇవ్వాలని బెల్లంపల్లి నియోజకవర్గానికి గోదావరి నీరు సరఫరా చేసి ఇంటింటికి మంచినీరు ఇవ్వాలి అసెంబ్లీ తీర్మానం ప్రకారం స్థానిక సంస్థలలో బిసి సమాజానికి 42% సీట్లు విధిగా అన్ని పార్టీలు కేటాయిస్తూ సంబంధిత జీవోను తీసుకురావాలిబెల్లంపల్లి రూరల్ ఉన్నటువంటి అన్ని గ్రామాలకు మిషన్ భగీరథ మంచినీరును ప్రతిరోజు ఇంటింటికి అందించాలి ఉపాధి హామీ పథకాన్ని 200 రోజులకు పెంచుతూ అందరికీ పని కల్పించాలి ఉపాధి కూలీల పెండింగ్ వేతనాలను వెంటనే చెల్లించాలి అని పేర్కొన్నారుఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి బొంతల లక్ష్మీనారాయణ,జిల్లా సమితి సభ్యులు మేకల రాజేశం, మండల కార్యవర్గ సభ్యులు, గోమాస గంగారాం, సహదేవ్ రావు, బుడిమే వెంకటేష్, కందుల సుదర్శన్, మేకల తిరుపతి, కళాని భూమేశ్వర్ తదితరులు పాల్గొన్నారు

## కాసిపేట గురుకులంలో ఘనంగా బోనాల పండుగ ఉత్సవాలు





ప్రజా గొంతుక న్యూస్ ఉమ్మడి జిల్లా బ్యూరో మామిడాల రవీందర్మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి జూలై 19 : శనివారం పట్టణంలోని తెలంగాణ సాంఘిక సంక్షేమ కాసిపేట గురుకుల పాఠశాల, కళాశాలలో బోనాల పండుగను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు పోతురాజుల వేషధారణ అందరిని ఆకట్టుకున్నాయి. డప్పు చప్పుల్లతో బోనాలను అంగ రంగ వైభవంగా తీసుకొని ఊరేగింపుగా అమ్మవారి వద్దకు వెళ్లారు. ప్రిన్సిపాల్ ఊటూరి సంతోష్ కుమార్ అమ్మవారికి నైవేద్యం సమర్పించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర పండుగ బోనాలను జరుపుకోవడం మన సంస్కృతి సాంప్రదాయాలకు ప్రతీకగా నిలుస్తాయన్నారు . ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు , విద్యార్థిని,విద్యార్థులు పాల్గొన్నారు.





## భూ సమస్య పరిష్కరించాలని కోరుతూ మంత్రి శ్రీధర్ బాబు ,కలెక్టర్ కలిసిన కాలనీ ప్రజా ప్రతినిధులు

మేడిపల్లి మండలం ప్రజా గొంతుక ప్రతినిధి బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 13వ డివిజన్ నందు గల గౌతమ్ నగర్ వాసులు ఎన్నో ఏళ్లుగా ఎదుర్కొంటున్న భూ సమస్యను వెంటనే పరిష్కరించి వారికి ఒక మార్గాన్ని చూపించాలని కోరుతూ బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ కాలనీ సంక్షేమ సంఘాల సమైక్య చైర్మన్ రాపోలు రాములు ఆధ్వర్యంలో కాలనీ అధ్యక్షులు భూపతి సారయ్య ,ముఖ్య సలహాదారులు గఫూర్ ,ప్రధాన కార్యదర్శి ముత్యాలుఆధ్వర్యంలో జిల్లా ఇన్చార్జి మంత్రి శ్రీధర్ బాబును కలిసి వినతిపత్రం ఇవ్వడం జరిగినది. ఈ విషయమై సదరు మంత్రి శ్రీధర్ బాబు సానుకూలంగా స్పందించి కలెక్టర్ ను కలవమని చెప్పడం జరిగింది. గౌతమ్ నగర్ సర్వే నెంబర్లు 63/26 నుండి 63/38 వరకు చట్టబద్ధంగా ఉండి లేవట్లు చేసిన భూమిని పేద, మధ్యతరగతి కుటుంబాలు కొనుక్కొని రిజిస్ట్రేషన్ చేసుకునిజీవనం కొనసాగించడం జరుగుతున్నది. అధికారులు ఇది ప్రభుత్వ స్థలం అంటూ గౌతమ్ నగర్ లో ఉండే ప్రజలను భయంభ్రాంతులకు గురిచేస్తున్నారు. అంతేకాకుండా ఇంటి నిర్మాణం చేసుకోవడానికి రెవెన్యూ అధికారులు అనుమతులు ఇవ్వడం లేదు. ఇకనైనా మీరు పెద్ద మనసు చేసుకొని మా కాలనీలకు ఇంటి నిర్మాణాలకు సహకరించాలని ఇన్చార్జి మంత్రి శ్రీధర్ బాబు కలెక్టర్ మను చౌదరి కి వేడుకోవడం జరిగినది. కలెక్టర్ మాకు సానుకూలంగా స్పందించి మా భూమి సమస్యలు విచారణ జరిపి మాకు త్వరగా న్యాయం చేయాలని కలెక్టర్ గారిని కోరడం జరిగినది. ఇంకా ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో సమైక్య సంఘాలఉపాధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి ,కాలనీ సలహాదారులు గఫూర్, ప్రధాన కార్యదర్శి ముత్యాలు తదితరులు పాల్గొనడం జరిగినది



## చేర్యాల రెవెన్యూ డివిజన్ ఏర్పాటుకై 25న జరిగే బంద్ ను జయప్రదం చేయండి.

జే.ఏ.సీ సమావేశంలో మద్దూరు మండల ప్రజలకు పిలుపు.

మద్దూరు,మండలం::ప్రజాగొంతుక ప్రతినిది::(ఏలూరి,బాలకృష్ణ) జులై:19:మద్దూరు : చేర్యాల ప్రాంత ప్రజల చిరకాల కోరిక రెవెన్యూ డివిజన్ ఏర్పాటు కోసం ఈనెల 25న జరిగే మండల కేంద్రాల బంద్ ను విజయవంతం చేయాలని జేఏసీ ఆధ్వర్యంలో శనివారం రోజు సిద్ధిపేట జిల్లా, మద్దూరు మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం ముందు సమావేశాన్ని ఏర్పాటు చెయ్యడం జరిగింది. ఈ సమావేశం లో జే.ఏ.సీ నాయకులు మాట్లాడుతూ, నియోజకవర్గ కేంద్రంగా, తాలూకాగా ఉండి నేడు పూర్తిగా అస్తిత్వాన్ని కోల్పోయి చిన్న మండలంగా కుదించబడి ఈ ప్రాంతం కుక్కలు చింపిన ఇస్తారు లాగా మారిందన్నారు. చేర్యాలకు పూర్వవైభవం తీసుకురావాలని గత పది సంవత్సరాల కాలంలో బీ.ఆర్.ఎస్ ప్రభుత్వంలో అనేక ఆందోళన కార్యక్రమాలు, ధర్నాలు, దీక్షలు చేపట్టినా గత ప్రభుత్వం ఈ ప్రాంతానికి తీరని అన్యాయం చేసిందని విమర్శించారు. నాటి టీ.పీ.సీ.సీ అధ్యక్షులు మరియు నేటి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జనగామ ఎన్నికల సభలో చేర్యాలను రెవెన్యూ డివిజన్ కేంద్రంగా ప్రకటిస్తామని హామీ ఇచ్చి నేటికీ అమలు చేయకపోవడం దురదృష్టకరమన్నారు. చేర్యాల ప్రాంతం విద్య, వైద్య, వ్యాపార రంగాల్లో వెనుకబడి ఉంది అని అన్నారు. చేర్యాలను రెవెన్యూ డివిజన్ చేస్తేనే అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతుందని పేర్కొన్నారు. ఈనెల 25న ఉదయం 6 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు జరిగే నాలుగు మండల కేంద్రాల బంద్ కు రాజకీయ పార్టీలకు అతీతంగా అన్ని వర్గాల ప్రజలు, వ్యాపార వాణిజ్య సంస్థలు స్వచ్ఛందంగా పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జే.ఏ.సీ నాయకులు అందె అశోక్, అందే బీరయ్య, బుట్టి సత్యనారాయణ, బస్వగళ్ల సిద్ధయ్య, ఈరి భూమయ్య, జంగిలి యాదగిరి, గడిపే రవి, కొండ్ర మల్లేష్, బంగ్లా భూపతి రెడ్డి, క్రరె నర్సిరెడ్డి, పాకాల ఇసాక్, బాలేశ్వర్, మనోజ్, షౌకత్, ఇంతియాజ్, నవీన్, యాదగిరి, కనకయ్య, పోశయ్య, యూసుఫ్, శ్రీనివాస్, ఆసీఫ్ తదితరులు పాల్గొన్నారు.

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ
ఆదివారం 20 జూలై 2025

# సబ్బండ కులాలు ఏకమవ్వాలి

### బీసీల రాజ్యాధికారానికి ఐక్యతే మార్గం మెట్టుకాడి శ్రీనివాస్

### గుండు ఆంజనేయులకు కార్యదర్శి పదవి, దేవేందర్‌కు ఉపాధ్యక్ష బాధ్యతలు



హైదరాబాద్, జూలై 19 (ప్రజా గొంతుక):బీసీలకు రాజ్యాధికారం రావాలంటే, అన్ని సబ్బండ కులాలు ఒక్కటిగా ఉండాల్సిన అవసరం ఉందని తెలంగాణ బీసీ మహాసభ రాష్ట్ర అధ్యక్షులు మెట్టుకాడి శ్రీనివాస్ పేర్కొన్నారు. బీసీ మహాసభ విస్తరణలో భాగంగా శుక్రవారం నగరంలో జరిగిన రాష్ట్రస్థాయి సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా బీసీ మహాసభలో కీలక నియామకాలు చేపట్టారు. లిగూడూరు (రంగారెడ్డి)లికు చెందిన గుండు ఆంజనేయులను రాష్ట్ర కార్యదర్శిగా, జయశంకర్ భూపాలపల్లి జిల్లాకు చెందిన దేవేందర్‌ను కార్మిక విభాగం రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా నియమించారు. వారి నియామక పత్రాలను మెట్టుకాడి శ్రీనివాస్ స్వయంగా అందజేశారు. ఈ కార్యక్రమాన్ని రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మానపాటి ప్రదీప్ కుమార్ సమర్థవంతంగా నిర్వహించారు.ఈ సందర్భంగా అధ్యక్షుడు శ్రీనివాస్ మాట్లాడుతూ "స్థానిక సంస్థల ఎన్నికల్లో మన ఓటు మనకే నినాదంతో బీసీలను గెలిపించేందుకు అన్ని సబ్బండ కులాల నాయకులు ఐకమత్యంతో పనిచేయాలి. సమన్వయంతోనే బీసీలకు రాజ్యాధికారం సాధ్యం" అన్నారు.ప్రధాన కార్యదర్శి మానపాటి ప్రదీప్ కుమార్ మాట్లాడుతూ "బీసీలు విద్య, ఉద్యోగ, ఆర్థిక రంగాల్లో ముందంజ వేసేలా కార్యాచరణ అవసరం" అని వివరించారు.యువత విభాగం రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు ఏవీఎం శ్రీధర్ వర్మ మాట్లాడుతూ "సబ్బండ కులాల మధ్య ఐక్యత ఉంటేనే సమగ్ర నాయకత్వం ఏర్పడుతుంది. విభజన కాకుండా ఏకతాటిపైకి రావాలి" అన్నారు.గుండు ఆంజనేయులు మాట్లాడుతూ..నాపై ఉంచిన నమ్మకాన్ని నిలబెడతా. రాష్ట్రవ్యాప్తంగా బీసీ కమిటీల ఏర్పాటు చేస్తూ బడుగు బలహీన వర్గాలకు సేవ అందించేందుకు కృషి చేస్తా" అని అన్నారు.దేవేందర్ మాట్లాడుతూ "కార్మిక విభాగంలో చైతన్యం నింపేందుకు రాష్ట్రవ్యాప్తంగా కమిటీల ఏర్పాటుకు కృషి చేస్తాను" అని తెలిపారు.ఈ సమావేశంలో బీసీ మహాసభ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కందమూరి బ్రహ్మయ్య, కార్మిక విభాగం రాష్ట్ర అధ్యక్షుడు కే కృష్ణాజీ, రంగారెడ్డి జిల్లా కార్యనిర్వాహక కార్యదర్శి చల్లా భరత్, మెట్టుకాడి ప్రభాకర్ ముదిరాజ్, హరిప్రకాశ్ గౌడ్, మంజుల, పుష్ప తదితరులు పాల్గొన్నారు.



## మౌలిక వసతుల కల్పనకు కృషి

ప్రజా గొంతుక కుత్బుల్లాపూర్కుత్బుల్లాపూర్ నియోజకవర్గం 126 – జగద్గిరిగుట్ట డివిజన్ బీహార్ గల్లీ – సీసల బస్తి ప్రధాన రహదారి, సోమయ్య నగర్ బస్తీలలో 30 లక్షల వ్యయంతో చేపట్టిన సిసి రోడ్డును బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.... అభివృద్ధి అనేది నిరంతర ప్రక్రియ అని పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా కాలనీలలో మౌలిక వసతులను కల్పించడం ప్రజా ప్రతినిధులుగా మా బాధ్యత అని, గత 12 ఏళ్ల కాలంలో కోట్లాది రూపాయల నిధులతో కుత్బుల్లాపూర్ నియోజకవర్గాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి పరిచామని, రానున్న రోజుల్లో మౌలిక వసతుల కల్పనలో కుత్బుల్లాపూర్ నియోజక వర్గాన్ని ఆదర్శవంతమైన నియోజకవర్గంగా తీర్చిదిద్దుతానన్నారు. అనంతరం సోమయ్య నగర్ లోని నల్ల పోచమ్మ దేవాలయంలో బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ కొలుకుల జగన్, డివిజన్ అధ్యక్షులు రుద్ర అశోక్, శ్రీ వెంకటేశ్వర దేవస్థానం మాజీ చైర్మన్ వేణు యాదవ్, వడ్డెర సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఎత్తరి మారయ్య, నాయకులు జైహింద్, అజం, విటల్, సాజిద్, ముంతాజ్, నాని, మహమూద్, ఖాయూమ్, సన్నీ, సంతోష్, లక్ష్మీ నాయక్, హాజీ, వెంకటేష్, లక్ష్మయ్య, జయ కృష్ణ, సీతమ్మ, బీహార్ బస్తీ అధ్యక్షులు ముఖేష్ కుమార్ సింగ్ ఇతర సంక్షేమ సంఘం సభ్యులు, సోమయ్య నగర్ అధ్యక్షులు తోక యాదగిరి, బస్తీ వాసులు గిరి, మనోజ్, విటల్, నరసింహా రెడ్డి, నాగేష్, ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

## జులై 29న జరిగే సిపిఎం పార్టీ జిల్లా వర్క్ షాప్ ను జయప్రదం చేయండి




ప్రజా గొంతుక న్యూస్/చౌటుప్పల్ అర్హులైన వారందరికీ వృద్ధాప్య, వితంతు,ఒంటరి మహిళలకు పెన్షన్లు ఇవ్వాలని సిపిఎం పార్టీ యాదాద్రి భువనగిరి జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బూరుగు కృష్ణారెడ్డి డిమాండ్ చేశారు.శనివారం రోజున చౌటుప్పల్ మున్సిపాలిటీ సమావేశం కామ్రేడ్ కందాల రంగారెడ్డి స్మారక భవనంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.గత నాలుగు సంవత్సరాలుగా వృద్ధాప్య, వితంతు,ఒంటరి మహిళలు, బోదకా లు,టిబి వ్యాధిగ్రస్తులు, వికలాంగులు, కల్లుగీత కార్మికులు,చేనేత కార్మికులు పెన్షన్లకు అప్లై చేయడం జరిగిందని. అధికారుల చుట్టూ అనేకమార్లు తిరిగిన పెన్షన్లు సాంక్షన్ చేయడం లేదని. రాష్ట్రంలోని పేదలను అధికార పార్టీ ఇబ్బందికి గురి చేస్తుందని అన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే 100 రోజుల్లోనే అమలు చేస్తామని చెప్పి 20 నెలలు గడుస్తున్న అతి గతి లేదని అన్నారు. ప్రభుత్వం ప్రకటించిన విధంగా పెన్షన్లు పెంచాలని డిమాండ్ చేశారు. జిల్లా కమిటీ సభ్యులు ఎండి పాషా,గోశిక కరుణాకర్, మాట్లాడుతూ ఈనెల 29న మంగళవారం రోజున లింగారెడ్డిగూడెం లో ఎం ఎస్ ఫంక్షన్ హాల్ నందు సిపిఎం పార్టీ యాదాద్రి భువనగిరి జిల్లా వర్క్ షాప్ నిర్వహించి జిల్లా వ్యాప్తంగా ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని అన్నారు. అఖిల భారత మహాసభలలో కర్తవ్యాలను జిల్లాకు అన్వయించి. ప్రణాళిక బద్ధంగా పనిచేస్తామని, ప్రజా ఉద్యమాలపై ,సమస్యలపై, జిల్లా వ్యాప్తంగా కార్యాచరణ రూపొందిస్తామని అన్నారు. అనంతరం జిల్లా వర్క్ షాప్ కరపత్రం విడుదల చేయడం జరిగింది. ఈ సమావేశంలో మున్సిపల్ కార్యదర్శి గోశిక కరుణాకర్ జిల్లా కమిటీ సభ్యులు ఎండి పాషా, అవ్వాలి రామేశ్వరి, నాయకులు బండారు నరసింహ,చీర్క సంజీవరెడ్డి, బత్తుల దాసు,చీరక అలివేలు, ఆకుల ధర్మయ్య,బోయ యాదయ్య, పొట్ట శ్రీను, చికూరి ఈ దయ, తూర్పునూరి మల్లేశం, జంగయ్య, కొండే శ్రీశైలం, సిహెచ్ పాండు, సప్పిడి శ్రీనివాసరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



## నర్సింగరావు పుట్టినరోజు

### వేడుకల్లో పాల్గొన్న శ్రీనివాస్ రెడ్డి

ప్రజా గొంతుక న్యూస్ దుగ్గొండి దుగ్గొండి మండల కేంద్రంలో మండల కాంగ్రెస్ యూత్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మండల కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ నర్సింగరావు పుట్టినరోజు వేడుకలు నిర్వహించారు ఈ కార్యక్రమంలో నర్సంపేట బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు తోకల శ్రీనివాస్ రెడ్డి మాజీ సర్పంచ్ ఎర్రల బాబు వర్కింగ్ ప్రెసిడెంట్ చెన్నూరి కిరణ్ రెడ్డి మండల నాయకులు జంగిలి రవి జిల్లా యూత్ ప్రధాన కార్యదర్శి పొదిల నరేష్ వైస్ ప్రెసిడెంట్ రూపిక శ్రవణ్ మండల యూత్ నాయకులు జంగిల్ నాగేష్ అమ్మ రోహిత్ కూర తోట సురేష్ కోర్కల ప్రశాంత్ సుకిన నాగరాజు సుకిన శ్రీను కొలుగూరి సుమంత్ మేక అశోక్ మందానిల్ గ్రామ పార్టీ అధ్యక్షులు కొలిపాక బుచ్చయ్య పొగాకు వెంకటేశ్వర్లు శ్రీధర్ దారావత్ రాజు రమేష్ తదితరులు పాల్గొన్నారు



## హెూమ్ ఫుడ్ ఐటమ్స్ ప్రదర్శన



ప్రజా గొంతుక న్యూస్/చౌటుప్పల్ 100 రోజుల కార్యక్రమం లో భాగంగా 48 వ రోజు పురపాలక సంఘం చౌటుప్పల్ యందు స్ట్రీట్ వెండర్ ఫుడ్ ఫెస్టివల్ కార్యక్రమం నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమం లో సంఘాల సభ్యులు వారు తయారు చేసిన అనేక రకాల హెూమ్ ఫుడ్ ఐటమ్స్, సంఘాల సభ్యులు చేతుల మీదుగా తయారు చేసిన ఉత్పత్తులు ప్రదర్శన చేయటం జరిగింది.ఈ కార్యక్రమం కమీషనర్ వేంకట్రాం రెడ్డి ప్రారంభించటం జరిగింది.ఈ కార్యక్రమం ఉద్దేశించి మహిళలు ఆర్థికంగా అభివృద్ధి పథం లో నడవాలని,మహిళలు స్వయంగా తయారు చేసిన ఉత్పత్తులు కొనుగోలు చేసి ఆర్థికంగా ఎదగాలని, ఇలాంటి కార్యక్రమా ల ద్వారా వారి లో ఉత్సాహం ఎక్కువ అవుతుందని, వాళ్ళ ఉత్పతులు ఎక్కువ పబ్లిసిటీ అవుతుందని తెలియ చేసారు. ఈ కార్యక్రమం లో కమీషనర్ వెంకట్రాం రెడ్డి మేనేజర్ శ్రీధర్ రెడ్డి టిఎంసి కవిత ఆఫీస్ స్టాఫ్,ఆర్పీలు, సంఘ సభ్యులు అందరు పాల్గొన్నారు.



## గురుకులాల్లో ఆహార నాణ్యతపై బీఆర్ఎస్ విద్యార్థి విభాగం తనిఖీ

ప్రజా గొంతుక న్యూస్ /చౌటుప్పల్ ఇటీవల రాష్ట్రవ్యాప్తంగా వరుసగా గురుకుల పాఠశాలలో విద్యార్థులకు ఫుడ్ పాయిజనింగ్ ఘటనలు సంభవిస్తున్న నేపథ్యంలో చౌటుప్పల్ టిఆర్ఎస్ పార్టీ విద్యార్థి విభాగం నాయకులు స్థానిక మోడల్ కాలేజీని సందర్శించారు.వారు విద్యార్థులకు అందుతున్న ఆహార వసతులపై సమగ్రంగా పరిశీలన చేపట్టి, మేనేజ్మెంట్‌కు కచ్చితంగా నాణ్యమైన మరియు ఆరోగ్యకరమైన భోజనమే అందించాల్సిన అవసరం ఉందని సూచించారు.ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ తో విద్యార్థి నాయకులు ముఖాముఖీ సమావేశమై పలు వినతులను స్వీకరించారు.ప్రిన్సిపల్ మాట్లాడుతూ %–% కళాశాల ప్రాంగణంలో పరిశుభ్రత లోపించడంతో చెట్లు,పొల్లు ఎక్కువగా పెరిగాయని, వాటిని తొలగించేందుకు తగిన చర్యలు తీసుకోవాలని కోరారు. అలాగే వంట గది నిర్మించేందుకు కావలసిన సౌకర్యాలకై సహకరించాలని సూచించారు.వీటిని గమనించిన విద్యార్థి విభాగం ప్రతినిధులు %–%తాము ఈ సమస్యలను సంబంధిత అధికార యంత్రాంగం దృష్టికి తీసుకెళ్లి, వీలైనంత త్వరగా పరిష్కరించేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమం విద్యార్థుల సంక్షేమం పట్ల బీఆర్ఎస్ విద్యార్థి విభాగం చూపుతున్న శ్రద్ధను చాటిచెప్పింది.చౌటుప్పల్ మండలం నాయకులు గంగాదేవి శివ చౌటుప్పల్ మున్సిపల్ నాయకులు ఊదరి రాకేష్. అత్తు.చింటు.సురేష్. అల్లి. రేహన్. నాజర్ నాయకులు సందర్శించారు



## ఐదు లక్షల ఎక్స్ గ్రేషియా


### చెక్కు అందించిన ఎమ్మెల్యే

ప్రజా గొంతుక నెక్కొండ ప్రతినిధి

వరంగల్ జిల్లా నెక్కొండ మండలం, అలంకనిపెట గ్రామనికి చెందిన చీకటి యాకయ్య గత సంవత్సర%శీ% సద్దుల బతుకమ్మ రోజు ప్రమాదవశాత్తు కరెంట్ షాక్ తగిలి మృతి చెందాడు వారి కుటుంబానికి 5 లక్షల ఎక్స్ గ్రేషియా చెక్కు మృతుని భార్య చీకటి లత కు ఎమ్మెల్యే దొంతి మాధవ రెడ్డి వారి చేతుల మీదుగా అందించారు ఈ కార్యక్రమం లో నర్సంపేట ఆర్డీవో ఉమారాణి ,నెక్కొండ తాసిల్దార్ రాజ్ కుమార్, మండల ప్రజా ప్రతినిధులు, డి ఈ నర్సంపేట్ పీ.తిరుపతి, ఏ డి ఈ ,నెక్కొండ శ్రీధర్ , నెక్కొండ ఏఈ చిరంజీవి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బక్కి అశోక్ , గ్రామ పార్టీ అధ్యక్షులు రాంపెల్లి శ్రవణ్ , మండల్ ఏసి సెల్ అధ్యక్షులు ఇడంపక ప్రకాశం, మండల్ పార్టీ ఉపాధ్యక్షులు ఆకుల ఉప్పలయ్య, తదితరులు పాల్గొన్నారు

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు   చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ





# ఫార్మర్ రిజిస్ట్రేషన్ తప్పనిసరి.

శివంపేట. ప్రజా గొంతుక న్యూస్, జూలై 19 :పట్టా పాస్ పుస్తకం కలిగిన రైతులందరూ తప్పనిసరిగా ఫార్మా రిజిస్ట్రేషన్ చేసుకోవాలని మండల ఏఈఓ రవివర్మ తెలిపారు. మెదక్ జిల్లా శివంపేట మండల పరిధిలోని సికిందలాపూర్ గ్రామంలో శనివారం ఫార్మర్ రిజిస్ట్రేషన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. పలువురు రైతుల వివరాలను సేకరించి ఆన్లైన్ లో నమోదు చేశారు. కేంద్ర ప్రభుత్వ పథకాల అమలు కోసం ప్రభుత్వం నూతనంగా 11 అంకెల విశిష్ట సంఖ్య ఫార్మర్ రిజిస్ట్రేషన్ చేసినట్లు తెలిపారు. రైతులందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు.

# నేడు మండలానికి ఎమ్మెల్యే రాక



కుల్కచర్ల, ప్రజా గొంతుక (ఘంటసాల పెంటయ్య):కుల్కచర్ల మండలంలో నేడు పరిగి ఎమ్మెల్యే డిసిసి అధ్యక్షులు డాక్టర్ టి.రామ్మోహన్ రెడ్డి సిసి రోడ్లు శంకుస్థాపన మరియు ప్రారంభోత్సవ కార్యక్రమానికి వస్తున్నారని మార్కెట్ కమిటీ చైర్మన్,మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బిఎస్. ఆంజనేయులు ఒక ప్రకటనలో తెలిపారు.పర్యటన వివరాలు.అదేవిధంగా ఈ క్రింది గ్రామాల్లో లబ్ధిదారులకు నూతన రేషన్ కార్డులను పంపిణీ చేస్తారు.చాపల గూడెం, తిరుమలాపూర్,లాల్ సింగ్ తండా, రాంపూర్ గ్రామంలో చెంచు కాలనీలలో రూ.60 లక్షలతో మల్టీపర్పస్ భవనాలు నిర్మాణానికి భూమి పూజ కార్యక్రమంలో పాల్గొంటారు.మధ్యాహ్నం కుసుమ సముద్రం,అనంతసాగర్,పుట్టపహాడ్,అంతారం,బిందంగడ్డ తాండ, చెరువు ముందలి తాండ, ఘనాపూర్,సాల్విడ్ గ్రామంలో చెంచు కాలనీలలో రూ. 60 లక్షలతో మల్టీపర్పస్ భవనాలు నిర్మాణానికి భూమి పూజ కార్యక్రమంలో పాల్గొంటారు.సాయంత్రం హన్మ్య నాయక్ తాండ,బండవెల్కి చర్ల,బొమ్మిరెడ్డి పల్లి,ఇప్పాయిపల్లి,రోకలి గుట్ట తండాలో ఉంటుందని సూచించారు. కాబట్టి ఈ కార్యక్రమాల్లో మండల కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు,యూత్ కాంగ్రెస్ నాయకులు,మహిళా కాంగ్రెస్ నాయకురాలు,సోషల్ మీడియా కోఆర్డినేటర్స్,ప్రజా ప్రతినిధులు,కార్యకర్తలు,ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా సోదరులు పాల్గొనగలరని తెలిపారు.



# ప్రతి పల్లెలో.... కాంగ్రెస్ పార్టీ జెండా పండగ



ప్రజా గొంతుక/మల్యాలఎమ్మెల్యే మేడిపల్లి సత్యం ఆదేశాల మేరకు మల్యాల మండలం లోని పలు గ్రామాలలో పల్లె పల్లెకు కాంగ్రెస్ జెండా పండగ కార్యక్రమాన్ని లంబాడిపల్లి, మ్యాడంపల్లి గ్రామలలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఆనంద రెడ్డి, ఏఎంసి మల్యాల చైర్మన్ బత్తిని మల్లేశ్వరి-శ్రీనివాస్ గౌడ్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం సీఎం రేవంత్ రెడ్డి ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను చొప్పదండి శాసనసభ్యులు మేడిపల్లి సత్యం ఎలాంటి అవినీతి లేకుండా పార్టీలకతీతంగా చొప్పదండి నియోజకవర్గంను అభివృద్ధి పథంలో నడిపిస్తు ప్రజలకు సేవ చేస్తున్న విధానాన్ని వివరించి రాబోయే స్థానిక సంస్థ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించవలసిందిగా కోరనైనది.ఈ కార్యక్రమంలో మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు శనిగరపు తిరుపతి, సీనియర్ కాంగ్రెస్ నాయకులు మ్యాక లక్ష్మణ్, తక్కల పల్లి,పీఏసీఎస్ చైర్మన్ చంద్రశేఖర్, లంబాడి పల్లి గ్రామ శాఖ అధ్యక్షుడు చంద్రయ్య, గుర్రం వెంకన్న గౌడ్ ముత్యాల నరసింహారెడ్డి, మరాటి సత్యన్నా,మరాటి గంగారెడ్డి, బండిరవిగౌడ్,జంగిలిహనుమంతు,కరుణాకర్,సురేష్,దేవయ్య తదితరులు పాల్గొన్నారు.




# జూనియర్ కళాశాల చుట్టూ ప్రహరీ గోడ నిర్మించి సమస్యలు పరిష్కరించాలి

ప్రజా గొంతుక న్యూస్ ఉమ్మడి జిల్లా బ్యూరో మామిడాల రవీందర్ మంచిర్యాల జిల్లా శనివారం జైపూర్ మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల అనేక సమస్యలతో కొట్టుమిట్టాడుతోందని అఖిల భారత విద్యార్థి బ్లాక్ ( ఏ ఐ ఎస్ బి) మంచిర్యాల జిల్లా ప్రధాన కార్యదర్శి కనుకుంట్ల సన్నీ గౌడ్ మాట్లాడుతూ కళాశాలకు ప్రహరీ గోడ నిర్మించాలని ఎన్నో సంవత్సరాలుగా ఆందోళన కార్యక్రమాలు చేస్తున్నప్పటికీ ప్రజా ప్రతినిధులు, అధికారులు స్పందించడంలేదని , నియోజకవర్గంలో అప్పటి ఎంపీ ఇప్పటి కార్మిక శాఖ మంత్రి వివేక్ వెంకటస్వామిగారే 2008లో కళాశాలను ప్రారంభించారని, కళాశాల సమస్యలపై స్పందించి కళాశాల చుట్టూ ప్రహరీ గోడ నిర్మించేల చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. మధ్యాహ్న సమయంలో విద్యార్థులకు మధ్యాహ్న భోజన పథకాన్ని అమలు చేయాలన్నారు. పెండింగ్లో ఉన్న స్కాలర్షిప్స్, ఫీజు రీఎంబర్స్మెంట్ విడుదలకై ఈనెల 23వ తేదీన వామపక్ష విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో విద్యాసంస్థల బంద్ ప్రకటిస్తున్నట్లు తెలిపారు. జిల్లా నాయకులు సుమంత్, నవీన్, తదితరులు పాల్గొన్నారు.



# శుభకార్యానికి హాజరైన ప్రముఖులు.

శివంపేట. ప్రజా గుంతక న్యూస్, జూలై 19 : మెదక్ జిల్లా. శివంపేట మండలం,పిల్లుట్ల గ్రామానికి చెందిన కీర్తిశేషులు మాజీ సర్పంచ్ పిల్లి సాయిలు కుమారుడు పిల్లి తిరుపతి కుమారుని తొట్టెల నామకరణ మహోత్సవానికి ముఖ్య అతిథిగా ప్రముఖ సంఘ సేవకులు, జిల్లా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, బిసి నాయకులు,బండారి గంగాధర్,మాజీ ఉపసర్పంచ్ బుర్ర మహేష్ గౌడ్, బొందిల శ్రీనివాస్ గౌడ్,కమ్మరి నరేందర్,మాజీ సర్పంచ్ పెద్దపులి రవి,గొల్లపల్లి పెద్ద నరసన్న, బిజిఆర్ యువసేన అధ్యక్షులు కుమ్మరి నాగరాజు, బండారి సాయి కిరణ్, గుర్రాల గణేష్,మాజీ స్కూల్ చైర్మన్ పిల్లి మధు,గుర్రాల బాలేష్,గొల్ల స్వామి,పిల్లి దుర్గయ్య,పిల్లి శ్రీనివాస్,పిల్లి మధు కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# శివంపేట మండల ఎంపీడీవో గా వెంకట లక్ష్మమ్మ.



శివంపేట.ప్రజా గొంతుక న్యూస్, జూలై 19 :మెదక్ జిల్లా. శివంపేట మండల ఎంపీడీవో గా శ్రీమతి వెంకట లక్ష్మమ్మ శనివారం రోజున బాధ్యతలను స్వీకరించడం జరిగింది. గజ్వేల్ దౌల్తాబాద్ మండల ఎంపీడీవో గా పని చేస్తున్న వెంకట లక్ష్మమ్మ బదిలీపై శివంపేటకు రావడం జరిగింది. శివంపేట మండల ఎంపీడీవో గా నాగేశ్వరరావు కామారెడ్డి జిల్లా రామారెడ్డి మండలానికి బదిలీపై వెళ్లడం జరిగింది. మండల అభివృద్ధికి తన వంతు సహకారాలను అందజేస్తానని, పదవి బాధ్యతలు స్వీకరించిన అనంతరం ఎంపీడీవో వెంకట లక్ష్మమ్మ తెలపడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎంపీఓ తిరుపతిరెడ్డి, సీనియర్ అసిస్టెంట్ నరేందర్ రెడ్డి కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.




# పాఠశాలకు వాటర్ ట్యాంక్ విరాళం.

**అందజేసిన గ్రామ బిఆర్ఎస్ పార్టీ యువ నాయకుడు ఉప్పరి ఆంజనేయులు.**

శివంపేట.ప్రజా గొంతుక న్యూస్, జులై 19 : మెదక్ జిల్లా. శివంపేట మండలం, లచ్చిరెడ్డిగూడెం గ్రామ ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు నీటి సమస్య ఉందని తెలుసుకున్న గ్రామ బిఆర్ఎస్ పార్టీ నాయకులు, గ్రామ ముదిరాజ్ సంఘం అధ్యక్షులు, మాజీ జెడ్పిటిసి పబ్బ మహేష్ గుప్తా అనుచర్యుడు,ఉప్పరి ఆంజనేయులు తన డబ్బులు 8,000 వేల రూపాయలతో 1,000 ఇంటర్నెట్ సామర్థ్యం కలిగిన వాటర్ ట్యాంక్ ప్లంబింగ్, ఫిట్టింగ్ నిర్మాణానికి విరాళాన్ని పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఆనంద్ కుమార్ కు ఇవ్వడం జరిగింది. ఆయన మాట్లాడుతూ గ్రామ అభివృద్ధి లక్ష్యంగా ఎల్లవేళల కృషి చేస్తానని, పుట్టిన ఊరుకు నేను చదువుకున్న పాఠశాల కాబట్టి, నా యొక్క పూర్తి సహాయ సహకారాలు గ్రామ అభివృద్ధికి ఎల్లవేళలా ఉంటాయని ఉప్పరి ఆంజనేయులు తెలిపారు.



# యూరియా సరఫరా ఉంది రైతులు ఆందోళన చెందవద్దు

ప్రజా గొంతుక న్యూస్ నర్సంపేట అధికారులపై మండిపడ్డ ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి నర్సంపేట లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో వ్యవసాయ, సహకార,రెవెన్యూ శాఖల అధికారులతో ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి సమీక్షా సమావేశం నిర్వహించారుఈ సందర్భంగా యూరియా కొరత రైతులు పడుతున్న ఇబ్బందులపై అధికారులను అడిగి తెలుసుకున్నారు అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ గత సంవత్సరం కన్నా మిన్నగా యూరియా సరఫరా ఉందని,రైతులు ఆందోళన చెందొద్దని తెలియజేశారు సహకార సంఘం,వ్యవసాయ శాఖ రెవెన్యూ అధికారులు ఎప్పటికప్పుడు పర్యవేక్షించి డీలర్ల నుండి రైతులకు యూరియా ఎరువులు పంపిణీ జరిగేలా చూడాలని లేని పక్షంలో కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.మీ పర్యవేక్షణ లోపం వల్లే రైతులు ఇబ్బందులు పడుతున్నారని అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. అంతేకాకుండా ప్రతిపక్షాలు అల్ప సంతోషంతో రైతులను రెచ్చగొడుతూ పత్రికల్లో ప్రకటన కోసం హడావుడి చేస్తున్నారని అన్నారు.రైతులు కూడా జాగ్రత్తగా ఎరువులను వాడుకోవాలని,అధిక మోతాదులో యూరియాను వినియోగించకుండా తగిన మోతాదులో వాడాలని సూచించారు

# దంచి కొడుతున్న వాన ఇబ్బంది పడుతున్న వాహనదారులు



ఉప్పల్ ప్రజా గొంతుక ప్రతినిధి హైదరాబాద్ అసలే వర్షాకాలం సడన్ గా వచ్చిన వానాతో నాచారం, మల్లాపూర్, చిలుక నగర్, బోడుప్పల్ తదితర ప్రాంతాలలో రోడ్లన్నీ జలమయమయ్యాయి. నీళ్లతో రోడ్లను నిండిపోవడంతో ప్రయాణ దారులకు తీవ్ర అంతరాయం ఏర్పడి ట్రాఫిక్ జాం ఏర్పడింది. అంతేకాకుండా రోడ్లపై విపరీతమైన నీళ్లు రావడంతో ముఖ్యంగా టూ వీలర్స్ వాహనదారులు ఎంత నిదానంగా ప్రయాణం చేస్తున్నప్పటికీ నీళ్లలో పెద్ద పెద్ద గుంతలు కయ్యులు తెలియకపోవడంవల్ల చాలామంది వాహనదారులు పడిపోవడం జరుగుతుంది. అలాగే డ్రైనేజీ సిస్టం ద్వారా నీళ్లు లోపటికి పోలేని పరిస్థితి ఉన్నందున నీళ్లన్నీ రోడ్లపై నిలిచిపోవడంతో ఎక్కడ దొంతలు ఉన్నాయి ఎక్కడ సరైన దారి ఉంది అనేది తెలియక వాహనదారులు చాలా తికమక పడుతున్నారు. అయినప్పటికీ మున్సిపాలిటీ సిబ్బంది ఎప్పటికప్పుడు నీళ్లు పోయే విధంగా సహా చర్యలు తీసుకుంటూనే ఉన్నారు.

# ఇందిరమ్మ ఇండ్లను పరిశీలించిన హౌసింగ్ పీడీ విజయ సింగ్



వలిగొండ జులై 19 ప్రజా గొంతుక ప్రతినిధి వలిగొండ గ్రామపంచాయతీ లో ఇందిరమ్మ ఇండ్లను శనివారం భువనగిరి హౌసింగ్ పీడీ విజయ్ సింగ్ పరిశీలించారు బీస్మెంటు లెవెల్ నిర్మాణాలు తొందరగా పూర్తి చేసుకోవాలని సూచించారు పిడి వెంట వలిగొండ ఎంపీడీవో జలంధర్ రెడ్డి పంచాయతీ కార్యదర్శి నాగరాజు తదితరులు పాల్గొన్నారు




## జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల రామాజీపేటలో

# ఘనంగా గోరింటాకు సంబరాలు

ప్రజా గొంతుక న్యూస్ రాయికల్రాయికల్ మండల్ రామాజీపేట ఉన్నత పాఠశాలలో తెలంగాణ సాంప్రదాయక ఆయుర్వేద గోరింటాకు సంబరాలు ఉపాధ్యాయినీలు మరియు విద్యార్థినిలు ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు గజ్జేల నరేందర్ మాట్లాడుతూ ఆరోగ్యానికి గోరింటాకు ఔషధంగా ఉపయోగ పడుతుందని మరియు ఆరోగ్య సమస్యలు నివారించబడుతాయి అని తెలిపారు ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు లక్ష్మీకాంతం,రమేష్, విజయ్ కుమార, కిరణ్, రమ, జ్యోతి, స్నేహలత, సుమలత, పద్మ, జమున, వానిశ్రీ, వ్యాయామ ఉపాధ్యాయుడు ప్రతాప్ రెడ్డి సిబ్బంది.శేఖర్, నర్సు తదితరులు పాల్గొన్నారు

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు  చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ
ఆదివారం 20 జూలై 2025

## ఆదరణ సేవ ఫౌండేషన్ లో పుట్టినరోజు సందర్భంగా అన్నదానం





ప్రజా గొంతుక న్యూస్ /మధిర ప్రతినిధి ఇరుగు పుల్లారావుమధిర పట్టణం సుశీల డిగ్రీ కాలేజ్ రోడ్ లో ఆదరణ సేవ ఫౌండేషన్ నందు హనుమాన్ జ్యువెలరీస్ ప్రొపరేటర్ అంగడాల గోపికృష్ణ పుట్టినరోజు సందర్భంగా వృద్ధులకి మతిస్థిమితం లేని వారికి పండ్లు స్వీట్లు మహోన్నతమైన అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆదరణ ఫౌండేషన్ వ్యవస్థాపకురాలు నిస్సి భోజనం అందజేసిన గోపి కుటుంబ సభ్యులకు ప్రత్యేక ధన్యవాదాలు గోపికి పుట్టినరోజు శుభాకాంక్షలు ఇలాంటి పుట్టినరోజులు మరెన్నో జరుపుకోవాలని నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో సుఖ సంతోషాలతో ఎల్లప్పుడూ ఆనందంగా ఉండాలని భగవంతుని కోరుకున్నారు. ఈ కార్యక్రమం లో అంగడాల గోపికృష్ణఅంగడాల గోపీనందవేల్పుల శంకర్ బాదినేని రాజశేఖర్ గార్లు పాల్గొన్నారు. మధిర రెస్క్యూ టీం ఆదరణ ఫౌండేషన్ 9963115303 నిస్సి

## సోలార్ పవర్ ప్లాంట్ లో పనిచేస్తున్నటువంటి సెక్యూరిటీ గార్డ్స్ కి రక్షణ ఎక్కడ ?

### పొమ్మనలేక పొగ పెడుతున్నారు అందరికీ డే నైట్ డ్యూటీలు సమానంగా ఇవ్వాలి



ప్రజా గొంతుక న్యూస్ ఉమ్మడి జిల్లా బ్యూరో మామిడాల రవీందర్మంచిర్యాల జిల్లా జులై 20 ఆదివారం మందమారి సింగరేణి సోలార్ పవర్ ప్లాంట్ లో పనిచేస్తున్న సెక్యూరిటీ గార్డులకి రక్షణ లేకుండా పోతుంది విష సర్పాల నడుమ భయాందోళనతో డ్యూటీ చేయడం జరుగుతుంది రక్షణ లేకుండా పోతుందని వాపోతున్నారు సూపర్వైజర్ తో సహా 8 మంది మాత్రమే పనిచేస్తున్నారు అలాగే సోలార్ ప్లాంట్ లో స్థానికులకు అవకాశం కల్పిస్తా అని చెప్పడం జరిగింది ఇప్పుడు స్థానికేతరులు 8 మంది ఎలా ఉంటున్నారు? స్థానికులకు ఉద్యోగాలు లేక ఇబ్బంది పడుతున్నారు మందమర్రి పట్టణంలో రెండు సోలార్ ప్లాంట్స్ఒక సోలార్ ప్లాంట్ వచ్చేసి 110 ఎకరాలు రెండవ సోలార్ ప్లాంట్ వచ్చేసి 90 ఎకరాలు మొత్తము 200 ఎకరాలు డే డ్యూటీ లో సూపర్వైజర్ ఒక్కరే ఉంటారు 200 ఎకరాల సోలార్ ప్లాంట్ లో6 మాత్రమే సెక్యూరిటీ గార్డ్స్ నైట్ డ్యూటీలు పనిచేస్తున్నారు స్టాఫ్ తక్కువగా ఉన్నందున వీరిపై బాధ్యత మరింత పెరిగింది గతంలో కూడా దొంగలు పడడం జరిగింది సోలార్ ప్లాంట్ లో దొంగలను పట్టుకుంటేనే మీకు ఇక్కడ ఉద్యోగం లేకుంటే అందర్నీ తొలగిస్తాను అని హెచ్చరించడం కూడా జరిగింది12 గంటలు సోలార్ ప్లాంట్ లో పనిచేస్తున్న సెక్యూరిటీ గార్డ్స్ లను ఇబ్బందులకు, భయభ్రాంతులకు గురి చేస్తూ డే డ్యూటీ కాకుండా నైట్ డ్యూటీలు మాత్రమే చేయాలని టార్గెట్ చేస్తున్నారు పొమ్మన లేక పొగ పెడుతున్నారు అందరికీ సమానంగా డే %ఽ% నైట్ డ్యూటీలు కల్పించాలి నిద్రాహారాలు మాని, ఆరోగ్యాన్ని పట్టించుకోకుండా బాధ్యతతో 12 గంటలు డ్యూటీ చేస్తే ఆరోగ్యం క్షీణించి భార్యా పిల్లలు కుటుంబంతో కలిసి సంతోషంగా ఉండకుండా నైట్ డ్యూటీల కే పరిమితమైన సెక్యూరిటీ గార్డ్స్ వారి జీవితాలు మందమర్రి జీఎం వెంటనే స్పందించి వారి సమస్యలు పరిష్కారం చేసి సోలార్ ప్లాంట్ లో సిబ్బందిని పెంచి సెక్యూరిటీ గార్డుల పని వేళలు తగ్గించాలి అని విమర్శలు

## ఇందిరమ్మ పథకం కింద గుడిసెలో రేకుల షెడ్డులో ఉన్న వాళ్లకి ప్రాధాన్యత ఇవ్వాలి

### మేకల రాజా ఎంఆర్పిఎస్ మధిర మండల అధ్యక్షులు.....



ప్రజా గొంతుక న్యూస్/ మధిర ప్రతినిధి ఇరుగు పుల్లారావుమధిర మండలంలోని పలు గ్రామాలలో ముందుగా ఇల్లు లేని వారికి రేకుల షెడ్డులో ఉన్న వాళ్లకి ముందు ప్రాధాన్యత ఇవ్వాలని ఇళ్ల నిర్మాణంలో ముందుగా అర్హులైన ప్రతి ఒక్క పేదవాడికి గూడు కల్పించే విషయంలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని సంబంధిత అధికారులను కోరడం జరిగింది.





## కాంగ్రెస్ పార్టీ కొత్తగూడెం నియోజకవర్గం ఇన్చార్జిగా నియమితులైన ఎంపీ రఘురాంరెడ్డి

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/భద్రాద్రి కొత్తగూడెం జిల్లా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కొత్తగూడెంలోని పొంగులేటి క్యాంపు కార్యాలయంలో జరిగిన స్థానిక సంస్థల ఎన్నికల సన్నాహక సమావేశం సందర్భంగా పాల్వంచ మండలానికి చెందిన ముఖ్య నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా రఘురాంరెడ్డిని ఇన్చార్జిగా నియమితులైనందుకు శాలువా బొకేలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు కొండం వెంకన్న గౌడ్, మాజీ జెడ్పిటిసి ఎర్రం శెట్టి ముత్తయ్య, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ జాలే జానకి రెడ్డి, పెద్దమ్మ గుడి చైర్మన్ బాలినేని నాగేశ్వరరావు, ఆర్టిఏ మెంబర్ బాదర్ల జోషి కుమార్, సీనియర్ అడ్వకేట్ అయిత గంగాధర్, కాంగ్రెస్ నాయకులు దర్మసోత్ ఉపేందర్, ఎర్రంశెట్టి మధుసూదన్ రావు, వాసం మంగయ్య, వై వెంకటేశ్వర్లు, ప్రసాద్, అనిత, గిరిప్రసాద్, డిష్ నాగేశ్వరరావు, నాగిరెడ్డి, వెంకటరెడ్డి, గిరిప్రసాద్,ఆవుల మధు తదితరులు పాల్గొన్నారు.

## వ్యాయామం ఆరోగ్యానికి అవసరం

### శాయంపేట ఎస్.ఐ పరమేశ్వర్



ప్రజా గొంతుక న్యూస్ / శాయంపేట జులై 19 :ప్రతిరోజు వ్యాయామం చేయడం వలన మనిషి శారీరకంగా మానసికంగా దృఢపరుతారని శాయంపేట ఎస్సై పరమేశ్వర్ అన్నారు ఆయన మాట్లాడుతూ మారిన జీవన ప్రమాణాలను మెరుగుపరుచుకునేందుకు వ్యాయామం తోడ్పాటు అందిస్తుందని తెలిపారు. వ్యాయామం చేయడం వలన తమ రోజువారి పనులలో చురుకుగా ఉంటారని ఉదయం పూట నడకతో కొన్ని రోగాలకు చెక్ పెట్టవచ్చన్నారు. వ్యాయామం చేయకపోవడం వల్ల చాలామంది రోగాల బారిన పడుతున్నారని ప్రతి ఒక్కరూ తమ దిన చర్యలో భాగంగా వ్యాయామం అలవాటు చేసుకోవాలని ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని సూచించారు. వ్యాయామంతో పాటు యోగ చేయడం వలన ఆరోగ్యంగా ఉంటామని తెలిపారు. ప్రతిరోజు 30 నిమిషాల నడకతో హృద్రోగా సమస్యలను నివారించవచ్చని తెలిపారు. ప్రధానంగా నేటి యువత వ్యాయామం ,ఆటలు అలవాటు చేసుకోవాలని సూచించారు.

## సాగునీటి విడుదల కోసం మంత్రికి వినతి పత్రం అందచేసిన...

### నర్సాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి ఆవుల రాజీ రెడ్డి

ప్రజా గొంతుక,//నర్సాపూర్ జులై19//నర్సాపూర్ నియోజకవర్గ పరిధిలోని వ్యవసాయ సాగు భూములకు సాగునీటి విడుదల కోసం శనివారం భారీ నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి నీ కలసి వ్యవసాయ సాగుకు సింగూర్,కొండ పోచమ్మ రిజర్వాయర్ల ద్వారా నీటిని విడుదల చేయాలని వినతి పత్రం అందజేసినట్లు నర్సాపూర్ నియోజకవర్గ ఇన్చార్జి ఆవుల రాజీ రెడ్డి తెలిపారు. ఈ విషయంలో మంత్రి సానుకూలంగా స్పందించారని త్వరలోనే సాగునీటి విడుదల కోసం కృషి చేస్తానని హామీ ఇచ్చినట్లు ఆయన అన్నారు.



## పిల్లాయిపల్లి కాలువ బాచారం వద్ద నీటి సామర్థ్యం పెంచాలి

ప్రజా గొంతుక న్యూస్/చౌటుప్పల్తెలంగాణ రైతు సంఘం చౌటుప్పల మండల కమిటీ ఆధ్వర్యంలో ఫిలాయిపల్లి కాల్వ బాచారం వద్ద నీటి సామర్థ్యం పెంచి పెద్దగూడెం వద్ద కాల్వకు గేట్లు లేక గ్రామాలకు వృధాగా పోతున్న నీటిని అక్కడ గేట్లు నిర్మించి నీరు అరికట్టి ఈ ప్రాంతానికి తాగునీరు అందించాలని నీటి పారుదల 6000 శాఖ డీఈ,ఏఈ,ఆర్డిఓ అధికారులకు వినతి పత్రం అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు బూర్గు కృష్ణారెడ్డి మాట్లాడుతూ పిలాయి పలి కాలువ ను అనేక పోరాటాలతో సాధించుకున్నాం. ఈ కాల్వద్వార పోచంపల్లి, చౌటుప్పల,వలిగొండ, రామన్నపేట,చిట్యాల ఐదు మండలాలకు ఈ గ్రామాలలో చెరువులు,కుంటలు నుండి ఈ ప్రాంతంలో సాగునీరుగా వస్తున్న పరిస్థితి ఉన్నది. ఈ ప్రాంతానికి ఎలాంటి సాగునీరు లేక ఫిలాయి పల్లి కాలు ద్వారా ఈ ప్రాంతం రైతాంగం వరి సాగు చేస్తున్న పరిస్థితి ఉంది. వర్షాలు లేక ఫిలాయిపల్లి కాల్వ సరిగా రాక ఈ ప్రాంత రైతాంగం అనేక ఇబ్బందులకు గురి అవుతున్నారు తక్షణమే సంబంధిత అధికారులు స్పందించి ఫిలాయిపల్లి కాలువ సామర్థ్యం పెంచి పెద్దగూడెం వద్ద వృధా పోతున్న నీరును అరికట్టాలని ,ఈ ప్రాంతానికి వచ్చే 70% నీరు వృధా పోతున్నది,30% నీరు 5 మండలాలు ఈ గ్రామాలకు వస్తున్న పరిస్థితి.వెంటనే ఈ ప్రాంతానికి సరిపడా సాగునీరు అందించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సింగిల్ విండో చైర్మన్ చీర్కు సంజీవరెడ్డి, పొట్ట శ్రీను ఆకుల ధర్మయ్య, ఇట్టబోయిన శేఖర్ జక్కడి గోపాల్ రెడ్డి చప్పిడి శ్రీనివాస్ రెడ్డి కొండే శ్రీశైలం తిగుళ్ల శ్రీను తదితరులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు సర్వతోముఖాభివృద్ధిని సాధించాలి

### మండల నోడల్ ఆఫీసర్ బీరెల్లి శ్రీనివాస్ రెడ్డి




ప్రజా గొంతుక న్యూస్ హుజూర్ నగర్ సూర్యాపేట జిల్లా హుజూర్ నగర్ ఎండిఆర్ హైస్కూల్ నందు శనివారం స్టూడెంట్ క్యాబినెట్ ఎలక్షన్స్ నిర్వహించడం జరిగింది అందులో భాగంగా మూడవ తరగతి నుంచి పదవ తరగతి వరకు ఓటర్లుగా విద్యార్థులు పాల్గొన్నారు పోటీ చేసే అభ్యర్థులు 8వ తరగతి 9వ తరగతి విద్యార్థులను ఎంపిక చేయడం జరిగింది. ఇట్టి ఎన్నికలను ప్రతి సంవత్సరం ఎం డి ఆర్ హైస్కూల్ నందు నిర్వహించడం ఆనవాయితీగా వస్తున్నటువంటి విధానం. ఇట్టి స్టూడెంట్ క్యాబినెట్ ఎలక్షన్ దృష్టిలో ఉంచుకొని ముఖ్యఅతిథిని మండల నోడల్ ఆఫీసర్ బీరెల్లి శ్రీనివాస్ రెడ్డి జిహెచ్ఎం జడ్పీహెచ్ఎస్ హుజూర్ నగర్ మరియు ఎం డి ఆర్ విద్యాసంస్థ చైర్మన్ మేరెడ్డి దామోదర్ రెడ్డి మరియు ఎం డి ఆర్ విద్యాసంస్థ ప్రిన్సిపల్ నలబోలు భూపాల్ రెడ్డి ఏఓ పింగళి నర్సిరెడ్డి విద్యార్థి ఎన్నికలలో అతిథులుగా పాల్గొన్నారు ఎలక్షన్లు ఉద్దేశించి వారు మాట్లాడుతూ దేశ భవిష్యత్తు నిర్మాణంలో విద్యార్థులు కీలక పాత్ర పోషించాలని దాని కొరకు ఇప్పటినుంచే ఒక ప్రణాళిక నిర్వహించాలని మన దేశం ఎన్నికల ద్వారా అనగా ప్రజాస్వామ్యం ద్వారా పరిపాలించ బడుతుందని విద్యార్థులకు తెలియజేస్తున్న ఎం డి ఆర్ హై స్కూల్ యాజమాన్యానికి ఉపాధ్యాయులకు అలాగే విద్యార్థిని విద్యార్థులకు బీరెల్లి శ్రీనివాస్ రెడ్డి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు ఎం డి ఆర్ విద్యాసంస్థల చైర్మన్ మే రెడ్డి దామోదర్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు అన్ని రంగాల్లో రాణించాలన్నారు ఎం డి ఆర్ విద్యాసంస్థ ప్రిన్సిపల్ నలబోలు భూపాల్ రెడ్డి మాట్లాడుతూ ప్రతి సంవత్సరం తమ విద్యాసంస్థలందు స్టూడెంట్ ఎలక్షన్స్ నిర్వహించడం జరుగుతుందని ఎందుకంటే విద్యార్థులను దేశ భవిష్యత్తు నిర్మాణంలో తమ వంతు పాత్ర పోషించే విధంగా తయారు చేయడం తమ పాఠశాల బాధ్యతగా స్వీకరిస్తామన్నారు సభను ఉద్దేశించి ఏవో నర్సిరెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు సర్వతోముఖాభివృద్ధిని సాధించాలన్నారు. కార్యక్రమంలో రిటర్నింగ్ ఆఫీసర్ గా ప్రిన్సిపాల్ నలబోలు భూపాల్ రెడ్డి వ్యవహరించగా ప్రిసైడింగ్ ఆఫీసర్ గా బానోతు రమేష్ వ్యవహరించారు ఇట్టి కార్యక్రమంలో ఎన్నికల అధికారులుగా వెంకట్ రెడ్డి, శ్రీను,నరసింహారావు,కృష్ణ,చినబాబు, భద్రాద్రి బాబు,మోయిన్,సైదులు మమత,సారిక మరియు ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు పాల్గొని విజయవంతం చేశారు

## జి.వి అకాడమి మధిర లో ఘనంగా బోనాల వేడుకలు



ప్రజా గొంతుక న్యూస్ /మధిర ప్రతినిధి ఇరుగు పుల్లారావు జి.వి అకాడమీ మధిర నందు ఆషాఢమాసంలో జరిగే బోనాల ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు సాంప్రదాయ బద్దంగా బోనాలను తయారు చేసుకొని పాఠశాలకు రావడం జరిగింది. ఈ సందర్భంగా విద్యార్థులు బోనాలను నెత్తిమీద పెట్టుకొని నృత్యం చేస్తూ అమ్మవారికి బోనాలను సమర్పించారు. ఈ సందర్భంగా పాఠశాల చైర్మన్ వెంపటి గోపీచంద్ బోనాల పండుగ విశిష్టతను తెలియజేశారు. ఈ సందర్భంగా బోనాల పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జోనల్ హెడ్ సాదినేని రాజేశ్వరి డైరెక్టర్. తేరాల శ్రీనివాస్ ప్రిన్సిపాల్ ఎమ్ సురేష్ బ్రాంచ్ హెడ్ నహార్ సుల్తానా ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు మరియు విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ






# మోడల్ స్కూల్ లో ప్రజాస్వామ్య పరిపాలన పై అవగాహన

ప్రజా గొంతుక న్యూస్/ చౌటుప్పల్యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ మున్సిపల్ లక్కారం లో ఉన్న తెలంగాణ గవర్నమెంట్ మోడల్ స్కూల్ లో జరిగినటువంటి స్కూల్ క్యాబినెట్ ఎలక్షన్స్ లో విద్యార్థిని విద్యార్థులు చురుకుగా పాల్గొని వారి ఓటును సద్వినియోగం చేసుకున్నారు.పాఠశాల క్యాబినెట్ కొరకై హెడ్బాయ్ హెడ్ గాల్స్ కల్చరల్ సెక్రటరీ స్పోర్ట్స్ సెక్రటరీ ఇతర శాఖలకు సంబంధించి ఎన్నిక నిర్వహించడం జరిగింది. ప్రజాస్వామ్య పరిపాలన పై అవగాహన పెంపొందించుటకు ఈ కార్యక్రమం ఎంతో ఉపయోగపడుతుందని ప్రిన్సిపాల్ సరస్వతి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు తదితర సిబ్బంది పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.



# రాజకీయ నాయకులు ఒత్తిడి సరికాదు...

జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి జులై 19 (ప్రజా గొంతుక ): గద్వాల్ జిల్లాకేంద్రం లో బహుజన సమాజ్ పార్టీ గద్వాల నియోజకవర్గ అధ్యక్షులు బండారి యస్. రాజు మాట్లాడుతూ..గ్రంథాలయ సెక్రెటరీ శ్యామ్ సుందర్ యే తన విధులు సక్రమంగా నిర్వహిస్తున్న కావాలనే కొందరు దళిత ఆఫీసర్ పైన ఆరోపణలు చేయడం తగదన్నారు, సెక్రెటరీ పదవి నుండి తొలగించా లని ఉద్దేశంతోనే సెక్రెటరీ గారి పైన లేనిపోని ఆరోపణలు చెయ్యడం దుర్మార్గం అని అన్నారు. గతం లో ఈ జిల్లా గ్రంథాలయ సెక్రెటరీగా ఉన్న వ్యక్తి పైన కూడా ఈ విధమైన ఆరోపణలు, మరియు నిందలు మోపి ఇక్కడ నుండి పంపి వేయడం జరిగింది, జిల్లా గ్రంథాలయ చైర్మన్ గారు అన్ని పనులు చూసుకోవాలి కానీ, కేవలం గ్రంథాలయ సెక్రెటరీ గారి మీదే ఆరోపణలుచేయడంమానుకోవాలని అని అన్నారు. అన్ని జిల్లాలలో గ్రంథాలయ భవనాలు ఉంటే జోగులాంబ గద్వాల జిల్లాలో గ్రంథాలయ భవనం మధ్యలోనే ఆపివేయడం జరిగింది, చైర్మన్ గారు దానిపైన మీ పనితనం చూపించి పాఠకులకు మంచి చేయాలన్నారు, తక్షణమే నిర్మాణంలో ఉన్న గ్రంథాలయాన్ని పూర్తి చేయాలని ప్రభుత్వన్ని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమం లో గద్వాల్ మండలం అధ్యక్షులు గుర్రం గడ్డ శివ, వరకుమార్ పాల్గొన్నారు.



## 10వేలు ఆర్థిక సహాయాన్ని అందజేసిన

# మల్దకల్ ఎస్సై నంధీకర్,



జోగులాంబ గద్వాల జిల్లా,జూలై 19 ( ప్రజా గొంతుక): జోగులాంబ గద్వాల జిల్లా మల్దకల్ మండలం బిజ్వారం గ్రామానికి చెందిన వృద్ధాప దంపతులు కర్రెన్న సవారమ్మ,వారి మనవరాలు విద్యార్థిని శృతి అనారోగ్య కారణంగా ఆర్థిక ఇబ్బందులతో సతమతమవుతున్న సందర్భాన్ని ఆశావర్కర్ ఎస్.కాంతమ్మ,జర్నలిస్ట్ ఎస్.తిరుమలేష్ ద్వారా తెలుసుకున్న మల్దకల్ ఎస్ఐ.నంధీకర్,బిజ్వారం గ్రామంలోని కర్రెన్న,సవారమ్మ నివాసానికి చేరుకొని మానవత్వంతో స్పందించి నెల రోజులపాటు అవసరమయ్యే నిత్యవసర సరుకులను అందించి వీరి ఆస్పత్రుల ఖర్చుల నిమిత్తమై 10 వేల రూపాయలను నేరుగా అందజేశారు.ఈ సందర్భంగా ఎస్ఐ.నంధీకర్ మాట్లాడుతూ..కర్రెన్న,సవారమ్మ దంపతులు వారి మనవరాలు శృతి అనారోగ్యం, ఆర్థిక సమస్యలతో ఇబ్బంది పడుతున్న విషయాన్ని మీడియా ద్వారా తెలుసుకొని నా వంతుగా ఆర్థిక సహాయాన్ని అందజేశామని అన్నారు.సమాజంలో ఇలాంటి నిరుపేదరికంలో ఉన్నవారికి మన వంతుగా సహాయం అందిస్తే మనోధైర్యంతో పాటు గొప్ప భరోసా ఇచ్చిన వాళ్ళం అవుతామని అన్నారు.ఈ సందర్భంలో కానిస్టేబుల్ తిప్పారెడ్డి,లక్ష్మన్న, హొంగార్డు మురళి, సామాజిక కార్యకర్తలు బిజ్వారం ఎస్.తిమ్మోతి,ఎస్.కర్రెన్న,ఎస్.యువరాజ్ తదితరులు ఉన్నారు.

# కాంగ్రెస్ ప్రభుత్వంలో రేషన్ కార్డుల పంపిణీ





జులై 19 ప్రజా గొంతుక న్యూస్ స్టేషన్ ఘనపూర్ నియోజక వర్గ ప్రతినిధి ప్రసాద్:ధర్మసాగర్ మండల కేంద్రంలో రైతు వేదిక లో రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమంలో స్టేషన్ ఘనపూర్ శాసనసభ్యులు కడియం శ్రీహరి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత నాలుగు సంక్షేమ పథకాలు ఒకటి ఇందిరమ్మ ఇల్లు రేషన్ కార్డు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా రైతు భరోసా ఈ నాలుగు కార్యక్రమాలకు కూడా ఆరోజు శ్రీకారం చుట్టాము ఈ రోజున నాకు చాలా సంతోషకరంగా ఉంది జనవరి 25 26 2025 నా శ్రీకారం చుట్టిన నాలుగు సంక్షేమ పథకాలు పూర్తిస్థాయిలో అమలు చేస్తున్నందుకు మన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి హృదయపూర్వక మన నియోజకవర్గ ప్రజల తరఫున నేను కృతజ్ఞతలు చేస్తున్నాను ఆరు మాసాల లోపే అన్ని అమలు అయినవి అంటే మామూలు మాటలు కాదు ఇది చూస్తూ ఉంటే మహిళలు అందరు పిల్లలని సంకలలో ఎత్తుకొని వచ్చారు కొంతమంది ఇద్దరు పిల్లలతో వచ్చారు దాదాపు 8 నుంచి 10 సంవత్సరాల నుండి కూడా గత ప్రభుత్వం ఈ రాష్ట్రంలో కొత్త రేషన్ కార్డు ఇవ్వలేదు అనేది స్పష్టంగా అర్థమవుతుంది 8 నుండి 10 సంవత్సరాలుగా ప్రజలు అవస్థ పడుతున్న పరిస్థితిని గమనించి కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే మొట్టమొదటి రాష్ట్రవ్యాప్తంగా ప్రజా పాలన అనే కార్యక్రమాన్ని తీసుకొని ఆ ప్రజా పాలన అనే కార్యక్రమంలో వివిధ ప్రభుత్వ పథకాలకు సంబంధించిన దరఖాస్తు తీసుకోవడం జరిగింది అందులో కొత్త రేషన్ కార్డు కొరకు చేర్పులు మార్పుకు కొరకు దరఖాస్తులు తీసుకున్నారు మీ సేవ ద్వారా దరఖాస్తులు చేసుకున్నారు అదేవిధంగా ప్రజా పాలనలో వచ్చిన దరఖాస్తులను మీ సేవ ద్వారా వచ్చిన దరఖాస్తులను నేరుగా ఎమ్మార్వో దగ్గరికి వచ్చిన అన్నిటిని పరిశీలించి విచారణ జరిపి ఈరోజు అర్హులు అయిన అందరికీ కూడా రేషన్ కార్డు ఇస్తున్నాము వాటితో పాటు మార్పులు చేసిన రేషన్ కార్డు కూడా ఈరోజు ఇవ్వడం చాలా సంతోషకరంగా ఉంది అని నేను ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను ధర్మసాగర్ మండలానికి సంబంధించి కొత్త రేషన్ కార్డు 924 ఇస్తున్నాము ఇది కాకుండా నెంబర్ అడిషన్ అంటే ఉన్న పాత రేషన్ కార్డులో కొత్తగా వచ్చిన పేర్లు చేర్పించినయి 2100 కొత్త రేషన్ కార్డు లు 924 ఇస్తున్నాము 2100 చర్పులతో కూడిన రేషన్ కార్డు ఇస్తున్నాము మొత్తంగా కొత్త రేషన్ కార్డు ద్వారా చేర్పుల ద్వారా మన ఒక్క మండలంలోనే 4,381 మందికి లబ్ధి చెందబోతున్నాయి అని ఈ సందర్భంగా ఇది చాలా గొప్ప విషయం రేషన్ కార్డ్ ఇవ్వడం అనేది నిరంతరంగా జరిగే ప్రక్రియ అన్నారు ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు అడిషనల్ కలెక్టర్ వెంకట్ రెడ్డి, ఎమ్మార్వో సదానందం, ఎంపీడీవో అనిల్ కుమార్, మండల అధ్యక్షులు గుర్రపు ప్రసాద్, మాజీ సర్పంచ్ ఎర్రబెల్లి శరత్, కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు.....

# ప్రజాసేవే లక్ష్యంగా రాజకీయాలలో దూసుకు వెళ్తున్న గట్టుపల్లి రవీందర్ రెడ్డి.



ప్రజాగొంతుక న్యూస్ గుర్రంపోడుతానొక్కడే విరివిగా ధనం సంపాదించుకోవాలి తన కుటుంబం మాత్రమే బాగుండాలి అనుకునే నేటి సమాజంలో తన సొంత గ్రామం కోసం అహర్నిశలు కష్టపడుతూ గ్రామ బాగు కోసం ఏదో ఒకటి చేయాలనే తపనతో ఉండేవారు చాలా అరుదుగా ఉంటారు.అలాంటి వారిలో నల్గొండ జిల్లా గుర్రంపోడు మండలం తేనెపల్లి గ్రామానికి చెందిన గట్టుపల్లి రవీందర్ రెడ్డి ముందంజలో ఉన్నారు. రవీందర్ రెడ్డి చిన్నప్పటినుంచి సామాన్య వ్యవసాయ కుటుంబంలో పుట్టి పెరిగి చిన్నప్పుడు ఎన్నో ఇబ్బందులను ఒడిదుడుకులను ఎదుర్కొని తాను పెద్ద అయిన తర్వాత సొంతంగా ఒక వ్యాపారం చేయాలనేటువంటి దృఢ నిశ్చయంతో బిల్డర్ గా తన జీవితాన్ని ప్రారంభించి నేడు సమాజంలో అందరూ చర్చించుకునే విధంగా గొప్ప స్థాయికి ఎదిగాడు. ఆ తర్వాత తన సంపాదన తనకుందులే సమాజం గురించి నాకెందుకు అనేటువంటి ఆలోచన లేకుండా తేనెపల్లి గ్రామ అభివృద్ధి కోసం ఏదో ఒకటి చేయాలని పలు సేవా కార్యక్రమాలు రవీందర్ రెడ్డి నిర్వహిస్తూ వచ్చాడు. నాగార్జునసాగర్ ఎమ్మెల్యే జై వీ రెడ్డి ఎంపీ రఘువీర్ రెడ్డి సేవాస్ఫూర్తితో అదే క్రమంలో తేనెపల్లి గ్రామంలో తన సొంత ఖర్చుతో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయించాడు. అదేవిధంగా గ్రామస్తులు ఇతర గ్రామాల ప్రజలు బస్సు కోసం నిరీక్షణ చేసే సమయంలో ఇబ్బంది పడుతున్నారనే విషయాన్ని గ్రహించి మరియు గ్రామంలోని ప్రతి వీధిలో పెద్ద మనుషులు కూర్చునేందుకు తన సొంత ఖర్చుతో 50 సిమెంటు బెంచీలను ఏర్పాటు చేయించాడు.అదే స్ఫూర్తితో తన సొంత గ్రామమైన తేనెపల్లి గ్రామంలో ఆపదలో ఉన్న ఏ కుటుంబానికైనా అండగా నేనున్నానని పలు సందర్భాలలో ఆర్థిక సహాయాలు అందజేస్తూ ప్రజాసేవకై అడుగులు వేస్తూ ముందుకు వెళుతున్న ఉపకారశీలి గట్టుపల్లి రవీందర్ రెడ్డి.గత కొన్ని సంవత్సరాలుగా తేనేపల్లి గ్రామంలో నిరుపేద కుటుంబాలకు విద్యా, వైద్యం మరియు శుభకార్యాలకు వినాయక నవరాత్రి ఉత్సవాలకు విరాళాలు అందజేశారు.ఈ ఉత్సవాల సమయంలో అన్న ప్రసాద వితరణ కూడా చేసి ఎంతోమందికి ఆపద సమయంలో ఆర్థిక సహాయాలు అందజేసి ఆపద్బాంధవుడిగా నిలుస్తున్నారు గట్టుపల్లి రవీందర్ రెడ్డి.తనకున్న దాంట్లోనే ప్రజలకు సేవ చేస్తూ తనకంటూ ఒక బ్రాండ్ ను ఏర్పాటు చేసుకుంటున్నాడు తేనేపల్లి గ్రామానికి చెందిన గట్టుపల్లి రవీందర్ రెడ్డి ఇప్పటికే ప్రజాక్షేత్రంలో ఉన్నారు అడిగినవారికి ఆలోచించకుండా మరుక్షణమే ఆర్థిక సహాయాలను అందజేస్తున్నారు.కల్మషం లేని ఆయన మనసు ప్రజలకు రక్షణగా నిలుస్తుంది అనడంలో ఏమాత్రం సందేహం లేదని చెప్పుకోవాలి. రవీందర్ రెడ్డి ఒక బ్రాండ్ అని చెప్పడం తక్కువే ఖర్చుకైనా సేవకైనా ఆయనతో ఎవరు సరిలేరని చెప్పాలి.యువ నాయకుడికి అడుగడుగునా నీరాజనాలు తన సంపాదన మొత్తం ప్రజల అభివృద్ధికి సొంతమని చెప్పడం ఆయన సేవా మనసే అని అనుకోవచ్చు.




# వంగవీడు ఎంపీ యుపిఎస్ నందు ఘనంగా బోనాల వేడుక

ప్రజా గొంతుక న్యూస్ /మధిర ప్రతినిధి ఇరుగు పుల్లారావుమన రాష్ట్ర పండగ అయినా బోనాల పండుగ సందర్భంగా మన ప్రాథమికోన్నత పాఠశాల వంగవీడులో బోనాల పండుగ నిర్వహించడం జరిగింది. పండగ సందర్భంగా అమ్మవారికి పాఠశాల ప్రధానోపాధ్యాయులు మర్రి కృష్ణయ్య కొబ్బరికాయ కొట్టి ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమంలో అమ్మవారిగా మూడవ తరగతి చదువుతున్న శ్యామల భావన (తండ్రి పేరు సైదిరెడ్డి) అమ్మవారిగా వేషం వేసి అందరినీ ఆకట్టుకున్నారు. అదేవిధంగా నవీను పోతురాజుగా వేషం వేసి అందర్నీ అలరించాడు.. ఈ సందర్భంగా పిల్లలు అమ్మవారి పాటలకు ,పోతురాజు ఆటలకు సంబంధించిన నృత్యాలను ప్రదర్శించడం జరిగింది. ఈ పర్వదినం సందర్భంగా పాఠశాలలో పిల్లలకు పాయసాన్ని మరియు వెజిటేబుల్ బిర్యాని అందించడం జరిగింది. ఈ కార్యక్రమం మొత్తాన్ని దిగ్విజయం చేయడంలో శ్రమించిన స్నేహితా మేడంకు ప్రత్యేక ధన్యవాదాలు ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు పిల్లలు మరియు గ్రామస్తులు పాల్గొనడం జరిగింది..

# సీఎంఆర్ హై స్కూల్ లో ఘనంగా బోనాల వేడుకలు

ప్రజా గొంతుక కుత్బుల్లాపూర్గాజులరామారం సి.ఎమ్.ఆర్ హై స్కూల్ లో శనివారం బోనాల పండుగ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ వేడుకల్లో బాలికలు అమ్మవారిగా, బాలురు పోతరాజులుగా అనేక సాంస్కృతిక కార్యక్రమాల్లో పాల్గొని వారి





ప్రదర్శనను కనబరిచారు.సాంప్రదాయ దుస్తుల్లో బాలికలు మహంకాళి దేవికి బోనం సమర్పించారు. విద్యార్థులు, ఉపాధ్యాయులు సంప్రదాయ తెలంగాణ బోనాలు నృత్యాలు చేశారు. స్కూల్లో ఇలాంటి పండుగలు జరుపుకోవడం వల్ల విద్యార్థుల్లో సంస్కృతి, సమైక్యత, భక్తి భావనలు పెరుగుతాయని కరస్పాండెంట్ సిహెచ్ గోపాల్ రెడ్డి, ప్రిన్సిపాల్ అమతి జ్యోత్స్న, ఏ.డి సత్తిబాబు, వైస్ ప్రిన్సిపాల్ మోహన్ తెలిపారు.

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు   చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ



# లోతట్టు ప్రాంతాలలో పర్యటించిన ఎమ్మెల్యే గాంధీ



శేరిలింగంపల్లి ప్రతినిధి, జులై 19 (ప్రజాగొంతుక) : ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాల పట్ల ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని ఎమ్మెల్యే గాంధీ నియోజకవర్గ ప్రజలకు సూచించారు.గత రెండు రోజులుగా కురుస్తున్న భారీ వర్షం కారణంగా శేరిలింగంపల్లి నియోజకవర్గంలో పరిధిలోని పలు డివిజన్ల లో ముంపు ప్రాంతలలో కలిగే సమస్యలను స్వయంగా తెలుసుకోవడానికి ముంపుకు గురయ్యే లోతట్టు ప్రాంతల్లో పలు శాఖల సంబంధిత అధికారులతో ఆయన పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలు అందరు వర్షకాలంను దృష్టిలో పెట్టుకొని అప్రమాత్రంగా ఉండలని, అత్యవసర పరిస్థితి తప్ప ఇంటి నుండి బయటకు రావొద్దని, ప్రతి ఒక్కరు స్వీయ రక్షణ చర్యలు పాటించాలని అన్నారు. వాతావరణ శాఖ సూచన ల మెరకు అప్రమత్రంగా ఉండలని ఎడతెరిపి లేకుండా కురుస్తున్నా భారీ వర్షాల కారణంగా, ప్రజలు, ప్రతి కాలనీ వాసులు, తమ ఇండ్ల నుంచి ఎవరు బయటకి రావొద్దు అని, అత్యవసరం తప్పితే ఎవరు బయటకి రాకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని, ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని , ఎటువంటి ఇబ్బందులు కలిగిన,(ఎలక్ట్రికల్, రోడ్డు, డ్రైనేజీ, మంచి నీటి) వంటి సమస్య లు ఎదురైన, వెంటనే సంబంధిత అధికారులకు గాని, తమకు గాని, మా కార్యాలయంకు గాని సంప్రదించవల్సిందిగా మనవి అని ఎమ్మెల్యే గాంధీ తెలిపారు. ఈ కార్యక్రమంలో జిహెచ్ఎంసి అధికారులు, ఏఈ ప్రశాంత్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# ప్రజలకు ఇబ్బంది కలగకుండా చర్యలు

## కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్

శేరిలింగంపల్లి ప్రతినిధి, జులై 19 (ప్రజాగొంతుక) : భారీ వర్షాల కారణంగా ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకుంటామని శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ అన్నారు. లోతట్టు ప్రాంతాలపై ప్రత్యేక దృష్టి సారించినట్లు తెలిపారు. శేరిలింగంపల్లి డివిజన్ లోగల లింగంపల్లి బస్తీలలో స్థానిక నాయకులతో కలిసి పర్యటించారు. ఈ సందర్భంగా స్థానికులను సమస్యలు అడిగి తెలుసుకున్నారు. కొత్తగా డ్రైనేజీ లైన్ ఏర్పాటుతోపాటు కొత్తగా సీసీ రోడ్డు ఏర్పాటు చేయాలని స్థానికులు కార్పొరేటర్ దృష్టికి తీసుకువచ్చారు. విద్యుత్ దీపాలు, 3 ఫేస్ కరెంట్ సమస్యలను వివరించారు, వెంటనే స్పందించిన కార్పొరేటర్ సమస్యలను పరిష్కరించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో లింగంపల్లి విలేజ్ డెవలప్మెంట్ కమిటీ ప్రెసిడెంట్ గడ్డం రవి యాదవ్, కొయ్యాడ లక్ష్మణ్ యాదవ్, పాశం రాజు యాదవ్, రాజు, యాదయ్య, కృష్ణ, అజీమ్, సురేష్, ముబీన్, వినోద్, వినయ్, అజామ్, అజ్జు, సాయి, రాజు, చైతన్య, చిన్న బాబు, టీం అబోడ్ అపార్ట్మెంట్ కమిటీ మెంబర్స్, ఎస్ జి టవర్స్ కమిటీ మెంబర్స్, స్థానిక కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.



# జర్నలిస్ట్ నర్సింగ్,బీరప్ప నగర్ విఠల్ రావు లను పరామర్శించిన ఎమ్మెల్యే వివేకానంద



ప్రజా గొంతుక కుత్బుల్లాపూర్కుత్బుల్లాపూర్ నియోజకవర్గం 126 - జగద్గిరిగుట్ట డివిజన్ వాసులు విఠల్ రావు పటేల్, జర్నలిస్ట్ నర్సింగ్ ఆరోగ్య పరిస్థితి బాగాలేదని తెలుసుకున్న బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ గారు శనివారం వారి, వారి నివాసంలో పరామర్శించారు. ఈ పరామర్శలో కార్పొరేటర్ జగన్, డివిజన్ అధ్యక్షులు రుద్ర అశోక్, శ్రీ వెంకటేశ్వర దేవస్థానం మాజీ చైర్మన్ వేణు యాదవ్, వడ్డెర సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఎత్తరి మారయ్య, నాయకులు నాని, జయకృష్ణ, పాత్రికేయులు గడ్డమీద బాల్ రాజ్, శేషా రెడ్డి, రవీందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో ఆయిల్ ఫామ్ పంటపై అవగాహన కార్యక్రమం



ప్రజా గొంతుక న్యూస్ /మధిర ప్రతినిధి ఇరుగు పుల్లారావుమధిర మండల పరిధిలోని మహదేవపురం,మడుపల్లి,మల్లవరం వంగవీడు దెందుకురు,జిలుగుమాడు నాగవరప్పాడు చిలుకూరు గ్రామాల్లో వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో ఆయిల్ పామ్ సాగుపై మరియు నానో యూరియా పై అవగాహన కార్యక్రమాలు కల్పించడం జరిగింది. ప్రస్తుత పరిస్థితులలో ఆయిల్ పామ్ పంట లాభదాయకమని ఒకసారి నాటితే 30 సంవత్సరం ల వరకు ఆదాయాన్ని ఇచ్చే పంట అని,కోతుల నుండి ప్రకృతి వైపరీత్యాల నుండి హాని లేని పంట అని చీడ పీడలు తక్కువగా ఆశించే పంట అని మార్కెటింగ్ సౌకర్యం ఉన్న పంట అని తెలిపారు. ప్రభుత్వం 200 రూపాయల విలువ గల మొక్కని రాయితీ మీద 20 రూపాయల కి ఇవ్వడం తో పాటు 4 సంవత్సరం ల పాటు నిర్వహణ ఖర్చుల కింద ప్రతి సంవత్సరం ఎకరాకు 4200 చొప్పున ఇస్తుంది. ఆయిల్ పామ్ పంటకు ఎస్ సి మరియు ఎస్ టీ లకు 100 శాతం బీసీ లకు మరియు చిన్న సన్న కారు రైతులకు 90 శాతం ఇతరులకు 80 శాతం రాయితీ పై డ్రిప్ పరికరాలు ఇవ్వడం జరుగుతుంది.ఈ విధంగా, ఆయిల్ పామ్ మొక్కలకు తోట నిర్వహణ ఖర్చులకు నాలుగు సంవత్సరాల వరకు మరియు డ్రిప్ ఇరిగేషన్ కు, ఒక ఎకరానికి 50,918 రూపాయలు ప్రభుత్వం సబ్సిడీ ఇస్తుందని తెలిపారు. నానో యూరియానానో యూరియా వాడకం వలన మొక్కకు పోషకాలు ఎక్కువ మోతాదులో అందుతాయని మరియు నానో యూరియా వాడకం వలన ఖర్చు తక్కువగాను మరియు పర్యావరణ కాలుష్యం తక్కువగా ఉంటుందని రైతులకు వివరించడం జరిగింది. 2- 4 యం ఎల్ లీటర్ నీటిలో కలిపి పిచికారి చేయాలని తెలియజేశారు. అలానే ఒక బస్తా యూరియాలో ఎంత అయితే నత్రజని పోషకం ఉంటుందో అంతే నత్రజని పోషకం 1/2 లీటరు నానో యూరియా ద్వారా లభిస్తుందని తెలియజేశారు. అలాగే యూరియాని ఒకేసారి కాకుండా పంటలో దఫ దఫాలుగా వేసుకోవాలని సూచించారు. నానో యూరియా ని అన్ని రకాల పురుగుమందులతో కలిపి పిచికారి చేసుకోవచ్చని తద్వారా పంట పెట్టుబడి తగ్గుతుంది అని వివరించారు.ఈ కార్యక్రమంలో ఏఈవో లు గురుమూర్తి జిష్ణు నిఖిత సుష్మ అమృత రఘు ప్రవల్లిక వేణు మరియు ఆయా గ్రామల రైతులు పాల్గొన్నారు.



# మహిళా ఆరోగ్య వికాస్ మెడికల్ క్యాంపును సద్వినియోగం చేసుకోండి..

## శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయ ప్రధాన అర్చకులు హరికృష్ణమాచార్యులు...

ప్రజా గొంతుక న్యూస్/ జమ్మికుంట ప్రతినిధి / రాజు యాదవ్ త్రిదండి చిన్న జీయర్ స్వామి వారి మంగళ శాసనములతో నేడు మహిళా ఆరోగ్య వికాస్ మెడికల్ క్యాంపు నిర్వహించడం జరుగుతుంది. ఈ అవకాశం జమ్మికుంట పట్టణ పరిసర ప్రాంత మహిళలు వినియోగించు కోవాలని శ్రీ వేంకటేశ్వర స్వామి దేవాలయ ప్రధానచార్యులు డింగరి హరికృష్ణమాచార్యులు తెలిపారు.(గర్భాశయ ముఖద్వారం మరియు రొమ్ము క్యాన్సర్ కు ఉచిత పరీక్షలు చేయబడును) వికాస తరంగిణి జమ్మికుంట శాఖ వారి ఆధ్వర్యంలో ఏర్పాటు చేయడం జరిగింది.ఈ కార్యక్రమం లో వికాస్ కో ఆర్డినేటర్స్. ముక్క శివకుమార్ బచ్చు వీరలింగం, అంతం రాజిరెడ్డి ,పుల్లూరి ప్రభాకర్ రావ్, వికాస తరంగిణి సభ్యులు పుల్లూరి శ్రీనివాస్,ఎదులాపురం వెంకటేష్,ఎలవేణి సమ్మయ్య మహిళలు కర్ర రజిత,తిరుమల, ఆశా జ్యోతి, పావని,మరియు భవాని పాల్గొన్నారు.

# మహిళల ఆర్థికాభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉంది ప్రకాష్ గౌడ్



రాజేంద్రనగర్, జూలై 19 (ప్రజా గొంతుక):రాజేంద్రనగర్ నియోజకవర్గంలోని శంషాబాద్ మండలం షాపూర్ గ్రామంలో మహిళా వారోత్సవాలు ఎస్వీఆర్ గార్డెన్స్ లో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ"రాష్ట్ర ప్రభుత్వం మహిళల ఆర్థికాభివృద్ధిని దృష్టిలో పెట్టుకొని వడ్డీ లేని రుణాలు, పావలావడ్డీ పథకాల కింద రూ. 340 కోట్లు విడుదల చేసింది. అందులో శంషాబాద్ మండలానికి రూ. 90 లక్షల చెక్కులు మహిళా సంఘాలకు అందజేశాం," అని తెలిపారు.మహిళలు ఆర్థికంగా బలపడితేనే సమాజ అభివృద్ధి సాధ్యమవుతుందని పేర్కొన్నారు. ఈ నిధులను సద్వినియోగం చేసుకొని, స్వయం ఉపాధిని అభివృద్ధి చేసుకోవాలని ఆయన సూచించారు.ఈ కార్యక్రమంలో అడిషనల్ డీఆర్డీవో జోజప్ప, డీపీఎం జయశ్రీ, మండల స్పెషల్ ఆఫీసర్ ఉల్లాస్, ఎంపీడీవో మున్ని, మాజీ జెడ్పిటీసీ నీరటి తన్వి రాజు ముదిరాజ్, మండల పార్టీ సీనియర్ నాయకులు చంద్రా రెడ్డి, కో-ఆపరేటివ్ చైర్మన్లు శ్రావణ్ కుమార్ గౌడ్, దవణాకర్ గౌడ్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఆనెగౌని శ్రీకాంత్ గౌడ్, మహేందర్ ముదిరాజ్, కోటేశ్వర్ గౌడ్, గుడాల కృష్ణయ్య గౌడ్, కొడావత్ రవీందర్ నాయక్, సతీష్ యాదవ్, రమేష్ యాదవ్, ఉదయ్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు. అలాగే వివిధ గ్రామాల సర్పంచులు, మాజీ ఎంపీటీసీలు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, అధికారులు హాజరయ్యారు

# మందకృష్ణ మాదిగ ని మర్యాదపూర్వకంగా కలిసిన జర్నలిస్టు భాస్కర్ కుటుంబం...



జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి జులై 19 (ప్రజా గొంతుక):జోగులాంబ గద్వాల జిల్లాకు వచ్చిన మందకృష్ణ మాదిగ అన్న గారిని మర్యాదపూర్వకంగా కలిసి, కొన్ని ఉద్యమాల యోగక్షేమాలు తెలుసుకొని, నేడు గద్వాలకు వచ్చిన పెన్షన్ దార్లపై కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు చేసిన వాగ్దానాలను నేడు సన్నక సమావేశంలో మాట్లాడడం చాలా సంతోషకరమని ఆయనఅని ఆ లింగనం చేసుకొని ఆయనకు ప్రత్యేక శుభాకాంక్షలు తెలియజేశారు.

# నూతన ఎంపీడీవో గా ఎస్ సాయి ప్రకాష్ బాధ్యతలు స్వీకరణ...



జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి జులై 19 (ప్రజా గొంతుక ):జోగులాంబ గద్వాల జిల్లా మల్దకల్ మండలం నూతన ఎంపీడీవో గా ఎస్ సాయి ప్రకాష్ బాధ్యతలు స్వీకరించారు. ఆయన రాకను ఎంపీడీవో సిబ్బంది, సూపర్డెంట్ పెద్ద నరసన్న, సీనియర్ అసిస్టెంట్ సూర్య ప్రకాశ్ రెడ్డి, జూనియర్ అసిస్టెంట్ తిరుపతిరెడ్డి, టైపిస్ట్ రెహమాన్, పంచాయతీ కార్యదర్శులు ఘనంగా సుస్వాగతం పలికారు. ఇక్కడ పని చేసిన ఎంపీడీవో ఆంజనేయ రెడ్డి జోగులాంబ గద్వాల జిల్లా ఇటిక్యాల మండలం కు బదిలీ వెళ్లారు. ఆయన స్థానంలో నారాయణ పేట జిల్లా ధన్వాడ మండలం నుంచి బదిలీలలో భాగంగా మల్దకల్ మండలం వచ్చినట్లు ఆయన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..పంచాయతీ కార్యదర్శులు విధులలోపారదర్శకంగాపనిచేయాలన్నారు. ముఖ్యంగా గ్రామాలలో పారిశుద్ధ్య పనులపై ఎప్పటికప్పుడు నిఘా ఉంచి అంటూ వ్యాధులు ప్రబలకుండా దోమల నివారణకై బ్లీచింగ్ పౌడర్, ఫాగింగ్ చేయిస్తూ చర్యలు చేపట్టాలన్నారు. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు మనమందరం వీధులలో అలసత్వం వహించకుండా సమయానికి కార్యాలయాలకు వెళ్లేలా చూసుకోవాలని ఎంపీడీవో ఎస్ సాయి ప్రకాష్ తెలిపారు.

# స్మార్ట్ లివింగ్, బోనాల సంబరాలతో చైతన్య విద్యార్థుల్లో చైతన్యం




జడ్చర్ల, జూలై 19 (ప్రజా గొంతుక):శ్రీ చైతన్య టెక్నో స్కూల్ వారు ప్రతి నెల నిర్వహించే స్మార్ట్ లివింగ్ కార్యక్రమం ఈ నెలా మొక్కలు నాటే కార్యక్రమంతో విశేషంగా కొనసాగింది. ఈ సందర్భంగా విద్యార్థులు పర్యావరణ పరిరక్షణపై నినాదాలతో పురవీధుల్లో ర్యాలీ నిర్వహించారు. విద్యార్థుల ఉత్సాహం, చైతన్యం స్థానికులను ఆకట్టుకుంది.ఈ సందర్భంగా స్కూల్ ప్రిన్సిపల్ డాక్టర్ సజీలా పర్వీన్ మాట్లాడుతూ‘‘సామాజిక బాధ్యత కలిగిన పౌరులుగా విద్యార్థులు ఎదగాలంటే ఇలాంటి కార్యక్రమాలే బలంగా మారతాయి” అని అన్నారు. తెలంగాణ రాష్ట్రం యొక్క సాంప్రదాయ బోనాల పండుగకు సంబంధించి పాఠశాల పరిధిలో విద్యార్థులకు అవగాహన కల్పిస్తూ బోనాల ఉత్సవాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు.ఈ సందర్భంగా ఏజిఎం భాస్కర్ రెడ్డి విద్యార్థులను అభినందిస్తూఈ తరహా కార్యక్రమాలు పిల్లల్లో సామాజిక బాధ్యతను పెంపొందిస్తాయి” అని అన్నారు. కోఆర్డినేటర్ రఘుబాబు మాట్లాడుతూ %-% “ఇది విద్యతో పాటు సాంస్కృతిక విలువల పరిరక్షణకు కూడా మార్గం” అని పేర్కొన్నారు.ఈ ఉత్సాహభరిత కార్యక్రమంలో పాఠశాల డీన్ విజయవర్ధన్ రెడ్డి, పీఈటీలు రాము, స్వామి, శ్రీకాంత్, సి బ్యాచ్ ఇంచార్జ్ స్రవంతి, ఉపాధ్యాయులు మల్రెడ్డి, సాకేత, ప్రవీణ్, జయప్రకాశ్, లక్ష్మీనారాయణ, లక్ష్మణ్, శ్రీవాణి, సుస్మిత, ఉమారాణి, నౌషిన్, జ్యోతి, షాహిన్, జోఫిషా, భాగ్యలక్ష్మి, కైసర్ తదితరులు పాల్గొన్నారు.

# కార్యకర్తలే పార్టీకి బలం





గండీడ్ జూలై 19ప్రజా గొంతుక న్యూస్మహబూబ్ నగర్ జిల్లా గండీడ్ మండలంకార్యకర్తలే పార్టీకి బలం అని ప్రతి ఒక్కరికి కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుంది అని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జితేందర్ రెడ్డి, పిసిసి సభ్యులు నరసింహారావు అన్నారు. శనివారం అంచన్ పల్లి, కస్లాపూర్, రంగారెడ్డి పల్లి గ్రామాలలో కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తల సమక్షంలో గ్రామ కమిటీలను ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామాలలో కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు కృషి చేయాలని, రానున్న స్థానిక సంస్థల ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులను గెలిపించేందుకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో. మాజీ సర్పంచ్ ప్రభాకర్ రెడ్డి, మొగులయ్య గౌడ్,ఎస్సీ సెల్ అధ్యక్షులు ఆశన్న, చెన్నారెడ్డి,లక్ష్మారెడ్డి, రవీందర్ రెడ్డి,కేశవులు,రాజు, వెంకటయ్య, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజా
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ



## బొంగోని సురేష్ గౌడ్ సమక్షంలో బి.జే.పి పార్టీలో చేరిన బిఆర్ఎస్ కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు.

మద్దూరు,మండలం::ప్రజాగొంతుక ప్రతినిది:(ఏలూరి,బాలకృష్ణ) జులై :19:సిద్దిపేట జిల్లా మద్దూరు మండల బి.ఆర్.ఎస్ కాంగ్రెస్ పార్టీని వీడి ముఖ్య నాయకులు, కార్యకర్తలు మరియు మండల యువకులు బి.జె.పి పార్టీ పై అభిమానంతో బీ.జే.వై.ఎం తెలంగాణ రాష్ట్ర నాయకుడు బొంగోని సురేష్ గౌడ్ ఆధ్వర్యంలో బి.జే.పి పార్టీలోకి చేరడం జరిగింది. ఇట్టి కార్యక్రమానికి మద్దూరు మండల పార్టీ అధ్యక్షుడు మోకు ఉదయ్ రెడ్డి అధ్యక్షత వహించారు. బి.జె.పి పార్టీ జనగామ జిల్లా అధ్యక్షుడు సౌడ రమేష్, స్థానిక సంస్థల జిల్లా ఇన్చార్జ్ ఉప్పల్ మాజీ ఎమ్మెల్యే బేతి సుభాష్ రెడ్డి, మరియు రాష్ట్ర నాయకులు దశమంత రెడ్డి, కె.వి.ఎల్ రెడ్డి, వారికి కండువా కప్పి భారతీయ జనతా పార్టీలోకి స్వాగతించడం జరిగింది. ఈ సందర్భంగా బొంగోని సురేష్ గౌడ్ మాట్లాడుతూ, బి.ఆర్.ఎస్, కాంగ్రెస్ పార్టీల నుండి ప్రజలకు జరుగుతున్న అన్యాయాలను దృష్టిలో పెట్టుకొని ప్రజలకు న్యాయం చేయడానికి మీరు బి.జె.పి పార్టీలోకి చేరడం చాలా సంతోషంగా ఉందని వారు పేర్కొన్నారు, అదేవిధంగా బిజెపి నినాదం "సబ్ కా సాత్, సబ్ కా వికాస్, సబ్ కా విశ్వాస్, సబ్ కా ప్రాయాస్" అని పార్టీలో కులమతాలకు తావు లేదని స్పష్టం చేశారు, ఇది బి.జె.పి అంత్యోదయ సిద్ధాంతం అని వారు అన్నారు. మన మండల ప్రజలకు బి.జె.పి పై ఉన్న ప్రేమ విశ్వాసం అనేది మీ చేరికతో మరోసారి రుజువైందని సురేష్ గౌడ్ వారికి తెలియజేశారు.మద్దూరు మండలంలోని సమస్యలను గుర్తించి వాటి పరిష్కారంపై పోరాటం చేయాలని అన్నారు. అదేవిధంగా రేపు రాబోవు రోజుల్లో స్థానిక సంస్థ ఎన్నికలలో బి.ఆర్.ఎస్ మరియు కాంగ్రెస్ పార్టీలకు బుద్ధి చెప్పాలని పిలుపు ఇవ్వడం జరిగింది. పార్టీలోకి వడ్ల కనకయ్య, కుక్కల కనకయ్య, కేశపురం శేఖర్, బోయిని కనకయ్య, ఏలూరి కర్ణాకర్, బోయినీ రమేష్, ఏలూరి రవి తదితరులు చేరారు. ఈ కార్యక్రమంలో బి.జె.పి పార్టీ మద్దూరు మండల నాయకులు కార్యకర్తలు మరియు పార్టీ అభిమానులు తదితరులు పాల్గొన్నారు.



## నేడు గాంధారి మైసమ్మ జాతర శాంతియుత వాతావరణం లో దర్శనం చేసుకుని పోలీసులతో సహకరించండి బెల్లంపల్లి ఏసీపీ. రవికుమార్.



ప్రజా గొంతుక న్యూస్ ఉమ్మడి జిల్లా బ్యూరో మామిడాల రవీందర్ మంచిర్యాల ఆదివారంగాంధారి మైసమ్మ బోనాల జాతర చివరి రోజున ఏర్పాట్లు బెల్లంపల్లి ఏసిపి అనంతరం మాట్లాడుతూ జాతరకు భక్తులు పెద్ద ఎత్తున చుట్టూ పక్కల గ్రామాల నుండి అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని మొక్కులు చెల్లించుకుంటారని, జాతరకు వచ్చే భక్తులు క్యూ-లైన్ లో వెళ్లి దర్శనం చేసుకోవాలని,అదేవిధంగా డ్యూటీలో ఉన్న పోలీస్ వారికి సహకరించాలని

జాతరకు వాహనాలలో వచ్చే భక్తులు ట్రాఫిక్ నియమాలు పాంటించాలని, రాంగ్ రూట్ లో రాకూడదని, పార్కింగ్ స్థలంలోనే వాహనాలు పెట్టుకోవాలని,పూజ చేయించుకున్న వాహానాలను పూజ అనంతరం వెంటనే పార్టింగు స్థలంలోకి పెట్టుకోవాలని పెట్టుకోవాలని సూచించారు మందమర్రి సీఐ శశిదర్ రెడ్డి మాట్లాడుతూ సిబ్బంది అందరు తమకు కేటాయించిన డ్యూటీనీ సక్రమంగా ఎలాంటి పొరపాటు చేయకుండా నిర్వహించాలని, జాతరకు వచ్చే భక్తులు డ్యూటీలో ఉన్న పోలీస్ వారికి సహకరించాలని భక్తులు స్వేచ్ఛ వాతావరణంలో అమ్మవారిని దర్శించుకోవాలని, మద్యం సేవించి వాహనాలు నడపవద్దని, జాతర ముగిసిన తరువాత భక్తులు అందరు సురక్షితంగా ఇంటికి వెళ్లాలని సీఐ శశిదర్ రెడ్డి పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో సీఐ లు ఆకుల అశోక్, సీఐ హనూక్, బెల్లంపల్లి సబ్ డివిజన్ లో గల ఎస్సై లు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

## బోనాల పండుగ శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే గాంధీ



శేరిలింగంపల్లి ప్రతినిధి, జులై 19 (ప్రజాగొంతుక) : శేరిలింగంపల్లి నియోజకవర్గ సమస్త ప్రజలకు, ప్రజాప్రతినిధులకు,గౌరవ కార్పొరేటర్లకు,నాయకులకు, కార్యకర్తలకు,పాత్రికేయ మిత్రులకు, శ్రేయభిలాషులకు,, అభిమానులకు ఎమ్మెల్యే గాంధీ ఆషాడ మాస బోనాల పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీక అయిన బోనాల పర్వదినం సందర్భంగా ప్రజలందరికి బోనాల పర్వదిన శుభాకాంక్షలు తెలియచేస్తున్నాను అని, అమ్మ వారి దీవెనలతో ప్రజలంతా సుఖ సంతోషాలతో జీవించాలని అమ్మవారిని వేడుకుంటున్నాను అని, అన్నారు. బోనాల సందర్భంగా ప్రతి గుడి వద్ద అన్ని రకాల మౌలిక వసతులు ఏర్పాటు చేశామని, ప్రజలకు ఎటువంటి ఇబ్బంది లేకుండ అన్ని రకాల వసతులు కలిపిస్తూ ప్రశాంత వాతావరణం కలిపించామని, బోనాలు ఎంతో అంగరంగ వైభవంగా జరిగేల అన్ని ఏర్పాట్లను చేశామని, బోనాల పండుగ మంచి ప్రశాంత వాతావరణంలో జరిగేవిదంగా అన్ని రకాల చర్యలు తీసుకున్నామని ఆయన తెలిపారు.



## జమ్మికుంటలో టెన్త్ విద్యార్థులకు సైకిళ్ల పంపిణీ

ప్రజా గొంతుక న్యూస్ / జమ్మికుంట/ ప్రతినిధి/ రాజు యాదవ్కరీంనగర్ పార్లమెంట్ పరిధిలోని ప్రభుత్వ పాఠశాలలో పదవ తరగతి చదువుకునే విద్యార్థినీ, విద్యార్థులందరికీ మోడీ కానుకగా కేంద్ర మంత్రి బండి సంజయ్ జన్మదినోత్సవం సందర్భంగా సైకిళ్ల పంపణీ కార్యక్రమానికి శ్రీకారం చుట్టారని, ఆ ప్రోగ్రాం లో భాగంగానే జమ్మికుంట విద్యార్థిని విద్యార్థులకు సైకిళ్లను శనివారం రోజున అందించడం జరిగిందని బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి తెలిపారు. జమ్మికుంటలో నీ ప్రభుత్వ పాఠశాల 10వ తరగతి విద్యార్థిని విద్యార్థులకు సైకిళ్ల పంపిణీ కార్యక్రమం జరిగింది. ఇట్టి కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన గంగాడి కృష్ణారెడ్డి ముందుగా విద్యార్థిని విద్యార్థులకు సైకిల్లను పంపిణీ చేసి మాట్లాడారు. ప్రధానమంత్రి నరేంద్రమోదీ కానుక పేరుతో కేంద్ర మంత్రి బండి సంజయ్ స్వయంగా వివిధ సంస్థల నుండి సేకరించిన కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ(సీఎస్సార్) నిధులతో ఈ సైకిళ్లను కొనుగోలు చేసి పేద విద్యార్థులకు పంపిణీ చేస్తున్నారని తెలిపారు.. కరీంనగర్ పార్లమెంట్ పరిధిలో దాదాపు 20 వేల సైకిలను కేంద్రమంత్రి బండి సంజయ్ కుమార్ విద్యార్థినీ విద్యార్థులకు అందజేసే మహత్తర కార్యక్రమానికి శ్రీకారం చుట్టారని తెలిపారు. పార్లమెంట్ పరిధిలోని అన్ని ప్రభుత్వ పాఠశాలలోని పదవ తరగతి విద్యార్థిని విద్యార్థులకు మొత్తం 20 వేల సైకిళ్లను దశలవారీగా పంపిణీ చేయడం జరుగుతుందని తెలిపారు. ముఖ్యంగా ప్రభుత్వ స్కూళ్లలో చదువుకునే విద్యార్థినీ విద్యార్థులు పేద కుటుంబం నుండి వచ్చిన వాళ్లే అధిక శాతం ఉంటారని , ఆ పిల్లలు తమ ఇంటి నుండి స్కూల్ దాకా వెళ్లడానికి తగిన రవాణా సౌకర్యాల్లేక, ఆటోలు, బస్సులు వెళ్లే స్థోమత లేక ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు.విద్యార్థుల పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని టెన్త్ బాలబాలికలకు రవాణా ఇబ్బంది ఉండకూడదనే సదుద్దేశంతో బండి సంజయ్ కుమార్ ప్రధాని మోదీ కానుకగా సైకిళ్లను పంపిణీ చేస్తున్నారని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో గర్ల్ హైస్కూల్ హెడ్ మాస్టర్ దామెర సుధాకర్, బాయ్స్ హైస్కూల్ హెడ్ మాస్టర్ సదానందం మరియు టీచర్స్ బిజెపి పట్టణ అధ్యక్షులు కొలకాని రాజు, జిల్లా ఓబీసీ ప్రధాన కార్యదర్శి ఆకుల రాజేందర్, జీడి మల్లేష్, కోరే రవిందర్, జడల శ్రీనివాస్, పల్లపు రవి, బుచ్చు శివకుమార్, కొండ్లె నగేష్, యాంసాని సమ్మయ్య, స్వరూప, నిరుపరాణి, కనుమల్ల లక్ష్మి, దొంతరవేన రమేష్ యాదవ్, బూరుగుపల్లి రాము, రాచపల్లి ప్రశాంత్, శ్రీవర్తి అఖిల్, పొనగంటి రవి, కురిమిల్ల అశోక్, ఎనమండ్ల రామస్వామి, ఆకుల పోచయ్య, బోనగిరి ప్రణీత్, సిరియాల విజయ్ తదితరులు పాల్గొన్నారు



## విద్యార్థులచే నమూనా ఎన్నికల నిర్వహణ

జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి జులై 19 (ప్రజా గొంతుక): జోగులాంబ గద్వాల జిల్లా మల్దకల్ స్థానిక జిల్లా పరిషత్ లో ఈ ప్రక్రియలో భాగంగా తరగతి మరియు పాఠశాల నాయకులను ప్రజాస్వామ్య పద్ధతిలో బ్యాలెట్ ఓటింగ్ ద్వారా ఎన్నుకోవడం జరిగింది. ఈ ఎన్నికల ప్రక్రియ తీరును మల్దకల్ మండల సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ నందికర్,రవినేని ఇన్స్పెక్టర్ మధుగారు పరిశీలించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఎస్సై మందికర్ గారు మాట్లాడుతూ విద్యార్థులకు ప్రజాస్వామ్య వ్యవస్థ పై ఇప్పటినుంచి అవగాహన కలిగి ఉండడం చాలా మంచి పరిణామం అని ఈ ఎన్నికలలో పాల్గొన్న అభ్యర్థులకు ఈ ప్రజాస్వాసపై ఒక అవగాహన ఏర్పడుతుందని ఇటువంటి కార్యక్రమాలు నిర్వహిస్తున్నందుకు పాఠశాల ప్రధానోపాధ్యాయులను అభినందించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీ సురేష్ గారు మాట్లాడుతూ ప్రజాస్వామ్య వ్యవస్థపై అవగాహన కొరకు మాత్రమే ఈ నమూనా ఎన్నికలను నిర్వహించడమైనదని తెలిపారు. ఈ కార్యక్రమంలో తరగతి , పాఠశాల లీడర్స్ గా ఎంపికైనటువంటి విద్యార్థులను అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు, విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



## నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్లో అభివృద్ధి పనులకు 75 కోట్ల నిధులు

ప్రజా గొంతుక కుత్బుల్లాపూర్కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ అభివృద్ధి పనుల కొరకు 75 కోట్ల నిధులు మంజూరు అయిన సందర్భంగా పత్రిక సమావేశం ఏర్పాటు చేసిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కొలన్ శ్రీనివాస్ రెడ్డి, నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ అధ్యక్షులు కొలన్ రాజశేఖర్ రెడ్డి.

ఈ సందర్భంగా రాజశేఖర్ రెడ్డి మాట్లాడుతూ....పత్రిక సమావేశం ద్వారా నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ ప్రజల తరుపున ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి, ఇంచార్జ్ మంత్రి దుద్ధిళ్ళ శ్రీధర్ బాబు, కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి లకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్లోని డివిజన్లలో వార్డులలో దశలవారీగా అభివృద్ధి పనులు చెప్పాడుతామని హామీ ఇచ్చారు.

ప్రజల ఆరోగ్యం కోసం పలు పార్కుల లలో పెన్ జిమ్ల ఏర్పాటుతో పాటు వాకింగ్ ట్రాక్లు,

అన్ని డివిజన్లలో మురుగు కాలువలు, సీసీ రోడ్లు, పలు పార్కులు ప్రజలకు అందుబాటులోకి మరికొన్ని పార్కుల సుందరీకరణ పనులు మంజూరయ్యాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో శ్రీశైలం యాదవ్, రాంచందర్ నాయక్, కృష్ణమరాజు, లింగాల గంగాధర్, సురేంద్ర కుమార్ యాదవ్, వర్మ రాజు, ప్రేమ్ కుమార్, సుబ్బు, యుగంధర్ రెడ్డి, పవన్, వీరబాబు, రఘు, పి వేమారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## గణనీయమైన చరిత్ర సృష్టించిన "జమ్మికుంట" మున్సిపాలిటీ




ప్రజా గొంతుక న్యూస్ / జమ్మికుంట ప్రతినిధి/ రాజు యాదవ్ తెలంగాణరాష్ట్రంలో ఉన్న 143 మున్సిపాలిటీల పరిధిలో గతంలో ఇంటిపన్ను వసూళ్లలో రెండు ఆర్థిక సంవత్సరాలు మొదటి సాధించి అరుదైన చరిత్ర సృష్టించిన జమ్మికుంట మున్సిపాలిటీ. శనివారం జమ్మికుంట మున్సిపాలిటీ స్వచ్ సర్వేక్షన్ లో రాష్ట్రంలో 17వ స్థానం సాధించడం అభినందనీయమని సిడిఎంఎ శ్రీదేవి మున్సిపల్ కమిషనర్ మహమ్మద్ అయాజ్, అధికారులను, సిబ్బందిని అభినందించినట్లు కమిషనర్ మహమ్మద్ అయాజ్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ మహమ్మద్ అయాజ్ మాట్లాడుతూ 2023 ఆర్థిక సంవత్సరంలో రాష్ట్రంలో 142 మున్సిపాలిటీలలో 92వ స్థానం, దేశంలో ఉన్న 4416 మున్సిపాలిటీలలో 1216వ స్థానంలో జమ్మికుంట మున్సిపాలిటీ నిల్వగా, 2024 ఆర్థిక సంవత్సరంలో రాష్ట్రంలో 143 మున్సిపాలిటీలకు జమ్మికుంట మున్సిపాలిటీ 17వ స్థానం, దేశంలో 4589 మున్సిపాలిటీలకు గాను జమ్మికుంట మున్సిపాలిటీ 217వ స్థానం సాధించడం హర్షణీయమని ఆయన అన్నారు. స్వచ్ సర్వేక్షన్ లో జమ్మికుంట 17వ స్థానంలో నిలిపే విధంగా కష్టపడ్డ మున్సిపాలిటీ పరిధిలోని ప్రజలకు, ప్రజా ప్రతినిధులకు, గత పాలకవర్గ సభ్యులకు, మున్సిపల్ అధికారులకు, సిబ్బందికి కమిషనర్ మహమ్మద్ అయాజ్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ అధికారులు పలువురు పాల్గొన్నారు.



## అక్రమ నిర్మాణాలపై ప్రశ్నిస్తున్న బిజెపి

ప్రజా గొంతుక న్యూస్/చౌటుప్పల్ చౌటుప్పల్ మున్సిపల్ పరిధిలో నాలా భూమిని కబ్జా చేసి నిర్మాణములు చేపడుతున్న విషయం మరియు బఫర్ జోన్ భూమిని కబ్జా చేసిన విషయంపై గత నెల రోజుల నుండి మున్సిపల్ కమీషనర్ కు ఆర్డీఓ కు ఇరిగేషన్ డి ఈ కి భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో అనేక పర్యాయాలు విన్నవించడం జరిగింది.ఇట్టి 13వ వార్డు నాలా కబ్జాకు గురవుతున్న ప్రాంతంలో ఎలాంటి కొలతలు చేయకుండా పెద్దల సమక్షంలో పంచాయతీ తీర్పు లాగా 45 ఫీట్ల వెడల్పు నాలా నిర్ధారించి వెళ్ళటం ఏమిటని బిజెపి ప్రశ్నిస్తున్నది. నాలా పొడవు వెడల్పు ఎంత ఉన్నది అనేది కొలత ద్వారా నిర్ధారించాలి. ఆ కొలతల ప్రకారం అక్రమ కట్టడాలు కూల్చివేయాలని భారతీయ జనతా పార్టీ కోరుతున్నది.కలెక్టర్ గతంలో నాలపై నిర్మాణాలను తొలగించారు. 10 శాతం భూమిలో తప్పుడు డాక్యుమెంట్ సృష్టించి అమ్మిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని భారతీయ జనతా పార్టీ డిమాండ్ చేసింది.ఆ 10 శాతం భూమిని స్థానికంగా మున్సిపల్ అధికారులు గ్రామపంచాయతీ కార్యదర్శులు అక్రమంగా అమ్మిన వారిపై చర్యలు తీసుకునే విధంగా బాధ్యతలు భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో కార్యక్రమాలు చేపడుతున్నామని అన్నారు ఈ సమావేశంలో దూడల భిక్షంగౌడ్ రమణగొని శంకర్ గుజ్జుల సురేందర్ రెడ్డి కంచర్ల గోవర్ధన్ రెడ్డి ఖైరంకొండ అశోక్,ఉడుగు యాదయ్య గౌడ్ కడారి ఐలయ్య కాసుల వెంకటేశం వంశీ గౌడ్ ఆల్మాసిపేట గౌతం తదితరులు పాల్గొన్నారు.

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు   చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ
ఆదివారం 20 జూలై 2025

# గత సంవత్సరం కన్నా మిన్నగా యూరియా నిలువలు



వరంగల్ జిల్లా : చెన్నారావుపేట మండలం ప్రతినిధి ( ప్రజా గొంతుక న్యూస్) , 19 జులై 2025.యూరియా కొరత డీలర్ల సృష్టి.అధికారులపై మండిపడ్డ ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి నర్సంపేట లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో వ్యవసాయ, సహకార,రెవెన్యూ శాఖల అధికారులతో ఎమ్మెల్యే శ్రీ దొంతి మాధవరెడ్డి గారు సమీక్షా సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా యూరియా కొరత రైతులు పడుతున్న ఇబ్బందులపై అధికారులను అడిగి తెలుసుకున్నారు అనంతరం ఎమ్మెల్యే గారు మాట్లాడుతూ గత సంవత్సరం కన్నా మిన్నగా యూరియా సరఫరా ఉందని,రైతులు ఆందోళన చెందొద్దని తెలియజేశారు సహకార సంఘం,వ్యవసాయ శాఖ రెవెన్యూ అధికారులు ఎప్పటికప్పుడు పర్యవేక్షించి డీలర్ల నుండి రైతులకు యూరియా ఎరువులు పంపిణీ జరిగేలా చూడాలని లేని పక్షంలో కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.మీ పర్యవేక్షణ లోపం వల్లే రైతులు ఇబ్బందులు పడుతున్నారని అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. అంతేకాకుండా ప్రతిపక్షాలు అల్ప సంతోషంతో రైతులను రెచ్చగొడుతూ పత్రికల్లో ప్రకటన కోసం హడావుడి చేస్తున్నారని అన్నారు.రైతులు కూడా జాగ్రత్తగా ఎరువులను వాడుకోవాలని,అధిక మోతాదులో యూరియాను వినియోగించకుండా తగిన మోతాదులో వాడాలని సూచించారు.

# నేడు కార్మిక, మైనింగ్ శాఖ మంత్రి జి. వివేక్ వెంకటస్వామి మంచిర్యాల జిల్లా పర్యటన



ప్రజా గొంతుక న్యూస్ ఉమ్మడి జిల్లా బ్యూరో మామిడాల రవీందర్మంచిర్యాల జిల్లా ఆదివారం కార్మిక శాఖ మంత్రి జిల్లాలోని వివిధ కార్యక్రమంలో పాల్గొననున్నారు ఉదయం తొమ్మిది గంటలకి సీసీసీ ఎక్స్ రోడ్ ఆదిపరాశక్తి బోనాల జాతరలో 10.గం. మందమర్రి మండలం వెంకటాపూర్ గ్రామంలో పోచమ్మ తల్లీ బోనాల జాతరలో 11.గం.మందమర్రి మండలం లోని బొక్కలగుట్ట గ్రామంలోని రైతు వేదికలో మంత్రి హోదాలో మొదటి సారి గ్రామానికి విచ్చేస్తున్న సందర్భంగా గ్రామస్తులు ఏర్పాటు చేసిన సన్మాన సభలో పాల్గొంటారు అనంతరం 12.గం.శ్రీశ్రీశ్రీ గాంధారి మైసమ్మ అమ్మవారి ఆషాడ మాస బోనాల జాతరలో పాల్గొంటారు 3.గం.చెన్నూర్ మండలం కిష్టంపేట్ గ్రామంలోని బి ఎం ఆర్ గార్డెన్స్ లో నిర్వహిస్తున్న ఇందిరా మహిళా శక్తి సంబరాలు -2025 కార్యక్రమంలో ముఖ్య అతిధిగా పాల్గొంటారు

# ఆర్ఎస్ఎస్ కుట్రలను ఎండగడతాం



ప్రజాగొంతుక (మెదక్ ప్రతినిధి జులై 19)ఆర్ఎస్ఎస్ శక్తులు ఈ దేశ మూల వాసులైన ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీల జోలికి వస్తే ఊరుకునేది లేదని లంబాడి హక్కుల పోరాట సమితి అధ్యక్షుడు దాస్రం నాయక్ హెచ్చరించారు. శనివారం నాడు మెదక్ వచ్చిన ఆయన తెలంగాణ విద్యా పరిరక్షణ కమిటీ అధ్యక్షుడు ప్రొఫెసర్ లక్ష్మీనారాయణ, దళిత బహుజన ఫ్రంట్ అధ్యక్షుడు శంకర్, టి పి టి ఎఫ్ రాష్ట్ర మాజీ అధ్యక్షుడు అశోక్ కుమార్, మానవ హక్కుల వేదిక రాష్ట్ర కార్యదర్శి షేక్ అహ్మద్, ఎల్ హెచ్ పి ఎస్ నేత గోపాల్ నాయక్ తో కలిసి బూరుగుపల్లి పాఠశాలను సందర్శించారు. ఈ సందర్భంగా నరేందర్ నాయక్ పై జరిగిన దాడిపై ప్రధానోపాధ్యాయుడుతో చర్చలు జరిపారు. అనంతరం జిల్లా విద్యాశాఖ అధికారి రాధాకృష్ణ రావును కలిశారు. నరేందర్ నాయక్ ఇచ్చిన నోటీసులు ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ దేశం తమదని, వలస బ్రాహ్మణుల ఆధిపత్యాన్ని సహించబోమని స్పష్టం చేశారు. ఈ దేశంలోని అట్టడుగు వర్గాల హక్కులను కాలరాసే కుట్రలను ఎండగడతామన్నారు. అంబేద్కర్ పూలే సావిత్రమ్మ స్ఫూర్తితో మనువాదుల కుట్రలను భగ్నం చేస్తామని ప్రకటించారు.

# దశ దినకర్మ కార్యక్రమంలో పాల్గొని చిత్రపటానికి పూలమాల వేసిన ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి.



వరంగల్ జిల్లా : చెన్నారావుపేట మండలం ప్రతినిధి ( ప్రజా గొంతుక న్యూస్ ) , 19 జులై 2025.నల్లబెల్లి మండలం కన్నరావుపేట గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వేముల సంపత్ రెడ్డి గారి తల్లి కీ,,శే,, వేముల వెంకటమ్మ గారు మరణించగా వారి దశ దినకర్మ కార్యక్రమంలో గౌరవ ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి గారు పాల్గొని చిత్రపటానికి పూలమాలవేసి కుటుంబ సభ్యులను పరామర్శించారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు కార్యకర్తలు గ్రామ పార్టీ నాయకులు పాల్గొన్నారు

# నరేంద్రనాయక్ పై దాడిని ఖండిస్తున్నాం: ప్రొఫెసర్ లక్ష్మీనారాయణ



ప్రజాగొంతుక (మెదక్ ప్రతినిధి జూలై 19)హవేలీ ఘనపురం మండలం బూరుగుపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పనిచేస్తున్న ఇంగ్లీష్ ఉపాధ్యాయుడు డాక్టర్ నరేందర్ నాయక్ పై బీజేవైఎం కార్యకర్తలు చేసిన దాడిని తీవ్రంగా ఖండిస్తున్నామని హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ ప్రొఫెసర్, తెలంగాణ విద్యా పరిరక్షణ కమిటీ అధ్యక్షుడు లక్ష్మీనారాయణ ప్రకటించారు. శనివారం నాడు మెదక్ పట్టణంలోని టీఎన్జీవో భవనంలో జిల్లాకు చెందిన ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీల ఐక్య సదస్సు జరిగింది. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా హాజరైన ప్రొఫెసర్ లక్ష్మీనారాయణ మాట్లాడుతూ విద్యాసంస్థల్లో మతపరమైన శక్తులు కలగజేసుకోవడం దుర్మార్గమన్నారు. విద్యా సంస్థలు లు లౌకిక విలువలు కలిగి ఉన్నాయని, ఆ భావనను దెబ్బతీసే కుట్రలను ఎండగట్టాలన్నారు. జిల్లా విద్యాశాఖ అధికారి ఏకపక్షంగా నిర్ణయం తీసుకోవడం సమంజసం కాదన్నారు. అధికారులు రాజ్యాంగబద్ధంగా పనిచేయాలని హితవు పలికారు. ఆర్ఎస్ఎస్ శక్తులు పనిగట్టుకుని ఇలాంటి కుట్రలు చేయడానికి ఖండిస్తున్నామని బహుజనముక్తి పార్టీ అధ్యక్షుడు దాసు రామ్ నాయక్ ఆరోపించారు. ఎస్సీ ఎస్టీ మైనార్టీల జోలికి వస్తే అంతు చూస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో దళిత బహుజన ఫ్రంట్ జాతీయ ప్రధాన కార్యదర్శి శంకర్, టి పి టి ఎఫ్ రాష్ట్ర మాజీ అధ్యక్షుడు అశోక్ కుమార్, మానవ హక్కుల వేదిక నేత షేక్ అహ్మద్, లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర నాయకుడు ప్రకాష్, హైకోర్టు న్యాయవాది వివేక్, నాయకులు గోపాల్, మైనార్టీ నేతలు జావిద్ మౌలానా, ఉమర్, డాక్టర్ సూఫీ, అంజద్, ఫాజిల్, ఎమ్మార్పీఎస్ నాయకులు బాలరాజు, రామస్వామి, నాయకులు స్వామి నాయక్, రంజిత్ నాయక్ పాల్గొన్నారు.




# రాష్ట్ర వ్యాప్త విద్యా సంస్థల బంద్ ను విజయవంతం చేయండి

ప్రజా గొంతుక జూలై 19 అశ్వరావుపేట నియోజకవర్గం ప్రతినిధిములకలపల్లి:జూలై 23 న జరిగే రాష్ట్ర వ్యాప్త విద్యాసంస్థల బంద్ ను జయప్రదం చేయాలని ఎస్ఎఫ్ఐ మండల నాయకులు సోహిల్ కోరారు.శనివారం మండల పరిధిలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఎస్ఎఫ్ఐ ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు.రాష్ట్రంలో గురుకుల పాఠశాలకు స్వంత భవనాలు లేక అద్దె భవనాల్లో గురుకుల పాఠశాలను నిర్వహిస్తున్నారని రాష్ట్రంలో గురుకుల పాఠశాలకు స్వంత భవనాలు వెంటనే నిర్మించాలని డిమాండ్ చేశారు.గత కాంగ్రెస్ ప్రభుత్వం నుంచి పెండింగ్ లో ఉన్న స్కాలర్ షిప్,ఫీజు రియంబర్స్మెంట్ బకాయిలను తక్షణమే చెల్లించాలని డిమాండ్ చేశారు.ప్రభుత్వ సంక్షేమ హాస్టళ్లలో మెస్, కాస్మెటిక్ చార్జీలను పెంచాలని డిమాండ్ చేశారు.రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వ విద్యా రంగం సంస్థలో ఉన్న సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు.విద్యార్థులకు ఉచిత బస్ పాసులు వెంటనే ఇవ్వాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో భాను ప్రకాష్,రంజిత్,మహేష్,శశి చందర్,అనిల్,కార్తీక్ మరియు చందు తదితరులు పాల్గొన్నారు.

# వరి లో కలుపు యాజమాన్యం



ప్రజా గొంతుక సుల్తానాబాద్ ప్రతినిధి: ఇరుకుల్ల వీరేశం వరి పంట వేద జల్లిన లేదా నాటిన 45 రోజుల వరకు కలుపు లేకుండా రైతులు జాగ్రత్త వహించాలి. వరి లో కలుపు యాజమాన్యం సరిగా పాటించక పోతే పంట 40 శాతం దిగుబడి నష్టపోయే అవకాశం ఉన్నది. పొలంలో విత్తన 3-5 రోజులకు లేదా నాట్లు వేసిన 3-5 రోజులకు ప్రిటిలాక్లోరం సేఫ్నర్ 600-800 మి.లీ(లేదా) బ్యూటాక్లోర్ 1-1.5 లీటర్లు / ఆక్సాడయార్జిల్ 35-45 గ్రాములు/ ప్రిటిలాక్లోర్ ం బెన్ సల్ఫూరాన్ మిథైల్ 4 కేజీల గుళికలు 20 కిలోల ఇసుకలో కలిపి చల్లుకోవాలి, విత్తిన (లేదా) నాటువేసిన 8-10 రోజుల్లోపు పైరజోసల్ఫ్యూరాన్ ఇథైల్ 80-100 గ్రాములు వాడుకోవడం ద్వారా గడ్డిజాతి కలుపును నివారిస్తుంది. లేకపోతే పైరజోసల్ఫ్యూరాన్ ఇథైల్ ం ప్రిటిలాక్లోర్ 4 కేజీల గుళికలు విత్తిన 8-10 రోజుల్లోపు పొలంలో చల్లుకోవాలి, విత్తిన(లేదా) నాటిన 15-20 రోజుల్లోపు సైహలోపాప్ పి బ్యూటైల్ 400 మి.లీ. లేదా ఫినాక్సీ ప్రాప్ ఇథైల్ 250 మి.లీ. ఎకరానికి 200 లీటర్ల నీటిలో కలిపి పిచికారీ చేసుకోవాలి. ఇవి గడ్డిజాతి కలుపు(ఊద, ఒడిపిలి) నివారణకు తోడ్పడుతుంది, తుంగజాతి, వెడల్పాకు కలుపు నివారణకు మెట్ సల్ఫ్యూరాన్ మిథైల్ం క్లోరిమ్యూరిన్ 8గ్రా./ బిస్ పైరిబాక్ సోడియం(గడ్డిజాతి, వెడల్పాకు కలుపు నివారణకు) 100 మి.లీ. ఒక ఎకరానికి చొప్పున 200 లీటర్ల నీటిలో కలిపి పిచికారీ చేయాలి, వెడల్పాకు కలుపు నివారణకు 20-30 రోజులకు 2,4-డి సోడియం సాల్ట్ అనే మందును 400-500 గ్రా. ఒక ఎకరానికి పిచికారీ చేసుకోవాలి. ఈ మందును పిచికారీ చేసినప్పుడు వరి పైరు తాత్కాలికంగా ఎర్రగా మారుతుంది. అప్పుడు ఎకరానికి 10 కిలోల యూరియా పైపాటుగా వేసుకుంటే పంట యథాస్థితికి వస్తుంది, కలుపు మందులు పిచికారీ చేసేందుకు సాధ్యమైనంత వరకు స్ప్రేయర్లను విడిగా ఉంచుకోవాలి, అలా వీలుకాని నేపథ్యంలో ఈ మందులను చల్లిన వెంటనే ఏమాత్రం అవశేషాలు లేకుండా మంచినీటితో పలుమార్లు శుభ్రం చేయాలి, పిచికారీ చేసేప్పుడు కలుపు మందులను, పురుగు, తెగుళ్ల మందులతో కలుపొద్దు. కాలపరిమితి దాటిన మందులను వాడొద్దు.కలుపు మందులను హ్యాండ్ స్ప్రేయర్‌తోనే పిచికారీ చేయాలి. పిచికారీ చేయుటకు సరైన నాజిల్ వాడాలి. ఎండ మరీ ఎక్కువగా ఉన్నప్పుడు, గాలి ఎక్కువగా వీస్తున్నప్పుడు కలుపు మందులు పిచికారీ చేయరాదు. ఉదయం లేదా సాయంత్రం వేళల్లో గాలి తక్కువగా ఉన్నప్పుడే పిచికారీ చేయడం మంచిది, కలుపు మొక్కలు 2-3 ఆకుల దశలో ఉన్నపుడే కలుపు మందులు సమర్థవంతంగా పనిచేస్తాయి,కలుపు మందులను రసాయనిక ఎరువులతో కలిపి వాడకూడదు, రైతులు కలుపు మందులను వాడే అప్పుడు వ్యవసాయ అధికారుల /శాస్త్రవేత్త ల సూచనల ప్రకారంగా వాడవలెను కలుపు నిర్మూలనకు పరిమితంగా రసాయనాలను వాడుతూ,, వీలైతే అంతరకృషి చేయడం వంటి సేద్య పద్ధతులు పాటిస్తూ సమగ్ర కలుపు యాజమాన్య పద్ధతులను పాటిస్తే మంచి దిగుబడులు ఉండవచ్చా అని పలు సూచనలు అందించిన వ్యవసాయ విస్తరణ అధికారిఎర్ర రాజు కనుకుల.

# బ్రాహ్మణ వెల్లెంల రిజర్వాయర్ ఆకస్మిక తనిఖీ చేసిన రాష్ట్ర.రోడ్లు భవనాల శాఖసినిమాటోగ్రఫీ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి.



(ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి)షేక్ షాకీర్: నల్లగొండ జిల్లా బ్యూరో: జులై 19 బ్రాహ్మణ వెల్లెంల రిజర్వాయర్ ఆకస్మిక తనిఖీ చేసిన రాష్ట్ర మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి..అధికారులకు పలు సూచనలు ఆదేశాలు ఇచ్చిన మంత్రి...రిజర్వాయర్ ఫుల్ లెవల్‌కు నీటిని నింపేందుకు అధికారులకు స్పష్టమైన సూచనలు...లెఫ్ట్,రైట్ మెయిన్ కెనాల్స్ పనులను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలన్న ఆదేశం...దోమలపల్లి చెరువును 10 రోజుల్లో నింపేలా చర్యలు తీసుకోవాలి..ఫీడర్ చానల్ తవ్వకాలకు తక్షణమే ఎస్టిమేట్లు సిద్ధం చేయాలని సూచన...భూసేకరణ పరిహారం రైతుల ఖాతాల్లో వెంటనే జమ చేయాలని ఆర్డీవో,అడిషనల్ కలెక్టర్ కు ఫోన్‌లో ఆదేశం...ఇప్పటివరకు 15,000 ఎకరాలకు సాగునీరు-లక్ష ఎకరాల లక్ష్యం సాధించడమే ధృఢ సంకల్పం...ఈ తనిఖీ సందర్భంగా ఇరిగేషన్ అధికారులను అభినందించిన మంత్రి...ప్రతి ఒక్కరూ రైతుల పట్ల కమిట్మెంట్ తో పనిచేయాలన్నారు...

# దేవాలయానికి ఇన్వేటర్ అందజేత.



శివంపేట. ప్రజా గొంతుక న్యూస్, జులై 19 :మెదక్ జిల్లా. శివంపేట మండలం, సికింద్రాపూర్ ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవస్థానంలో విద్యుత్ నిరంతరాయంగ కొనసాగడానికి నూతన ఇన్వేటర్ విరాళంగా కూచవరం గ్రామ వాస్తవ్యులు దాత శ్రీ కిరణ్ కుమార్ యాదవ్ దేవస్థానానికి బహుకరించడం జరిగింది. వారికి వారి కుటుంబానికి స్వామి వారి అనుగ్రహం ఎల్లవేళలా ఉంటాయని పూజారి ధనుంజయ శర్మ అన్నారు.

## నల్లగొండ లో(కాలా పాషా) అలియాస్

# కుర్చీ తాత... హల్చల్...!



(ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి) షేక్ షాకీర్:
నల్లగొండజిల్లాబ్యూరో:జులై:19నల్లగొండలో కుర్చీ తాత అలియాస్ కాలపాషాసందడిచేశారు.ప్రజలతో సెల్ఫీలు దిగుతూ, "రాజకీయనాయకుడు అంటే ఎనిమిది అర్థాలు కలిగిన వ్యక్తి"అంటూ తనదైన శైలిలో వ్యాఖ్యానించారు. మంత్రినికలవడానికి వచ్చానని, ఆసుపత్రిలో తన ఆరోగ్యంకూడా చెక్ చేయించుకుంటానని చెప్పారు.

# ములకలపల్లి మండలంలో పర్యటించిన ఎమ్మెల్యే జారే



ప్రజా గొంతుక జూలై 19 అశ్వరావుపేట నియోజకవర్గం ప్రతినిధిములకలపల్లి మండలంలోని రైతు వేదికలో నిర్వహించిన రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమంలో అశ్వారావుపేట శాసనసభ్యులు జారె ఆదినారాయణ పాల్గొని నూతనంగా మంజూరైన కొత్త రేషన్ కార్డులను స్వయంగా పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే జారే మాట్లాడుతూ.ఎంతో కాలంగా రేషన్ కార్డు కోసం ఎదురుచూస్తున్న అనేక మంది పేద కుటుంబాలకు కాంగ్రెస్ ప్రభుత్వంలో న్యాయం జరగడం సంతోషంగా ఉందన్నారు.రాబోయే మూడు సంవత్సరాలలో మరిన్ని సంక్షేమ పథకాలు అందజేస్తామని పేర్కొన్నారు.త్వరలో జరగనున్న స్థానిక సంస్థల ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీని దీవించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో మండల అధికారులు మండల నాయకులు కార్యకర్తలు అభిమానులు లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

RNI:TGTEL/25/A1032
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు    చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ



## జూలై 24 జాబ్ మేళా నిర్వహణ.. జిల్లా ఉపాధి అధికారి వై. తిరుపతిరావు.

ప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి: ఇరుకుల్ల వీరేశం జిల్లాలోని నిరుద్యోగ యువతీ, యువకులకు పెద్దపల్లి జిల్లా నందు కృషి విజ్ఞాన్ ఫెర్టిలైజర్ లో ఉద్యోగాలు కల్పించుటకు ఈనెల 24న గురువారం రోజున సమీకృత జిల్లా కలెక్టరేట్ లో రూమ్ నెం.225 పైన నందు జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు జిల్లా ఉపాధి అధికారి వై. తిరుపతి రావు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. కృషి విజ్ఞాన్ ఫెర్టిలైజర్ సంస్థలో (67) పోస్టులకు ఇంటర్వ్యులు నిర్వహించడం జరుగుతుంది. ఇట్టి పోస్టుల పేరు %ఝశ్రీవం% ఎగ్జిక్యూటివ్(60) అండ్ ఫీల్డ్ డెవలప్మెంట్ ఆఫీసర్స్ (04), హెచ్ ఆర్ మేనేజర్స్ (02) అండ్ ఆఫీస్ బాయ్ (01) లు ఖాళీలు ఉన్నాయని ఇట్టి పోస్టులకు విద్యా అర్హత %వాజ%, ఇంటర్, డిప్లొమా, ఎనీ డిగ్రీ అండ్ ఎంబీఏ మరియు ఆపై చదివిన వారు అర్హులని, వీరి వయస్సు 18 సంవత్సరాల నుంచి 45 సంవత్సరాలు ఉండాలని తెలిపారు. ఇట్టి పోస్టులకు యువతీ, యువకులకు అర్హత కలదు. ఆసక్తి ఉన్నవారు జూలై 24న ఉదయం 11 గంటలకు సర్టిఫికేట్స్ జిరాక్స్ లతో సమీకృత జిల్లా కలెక్టరేట్ లో రూమ్ నెం.225 పైన గల జిల్లా ఉపాధి కార్యాలయం, వచ్చి తమ పేరు నమోదు చేసుకోవాలని, మరిన్ని వివరాలకు 9391420932, 8985336947, 8121262441 నందు సంప్రదించాలని జిల్లా ఉపాధి అధికారి వై. తిరుపతిరావు ఆ ప్రకటనలో తెలిపారు.



## బిఆర్ఎస్ నాయకుడు చిలుకల భాస్కర్ కన్నుమూత

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి / అచ్చంపేట :- అచ్చంపేట పట్టణంలోని 7వ వార్డ్ మహేంద్ర నగర్ కాలనీకి చెందిన ప్రముఖ బిఆర్ఎస్ నాయకుడు చిలుకల భాస్కర్ అకాల మరణం పాలయ్యారు. ఆయన మృతిపై బిఆర్ఎస్ శ్రేణులు, స్థానికులు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. మాజీ ఎమ్మెల్యే డాక్టర్ గువ్వల బాలరాజు ఆదేశాల మేరకు, 7వ వార్డు వాసులు మేదరి సురేష్, చిలుకల భాస్కర్ కుటుంబానికి రూ. 5,000 ఆర్థిక సాయం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, పార్టీ కార్యకర్తలు కుటుంబాలతో కట్టుబాటు తప్పనిసరి అని, ఎలాంటి పరిస్థితుల్లోనూ వారిని వదిలిపెట్టమని చెప్పారు. చిలుకల భాస్కర్ ఆత్మకు శాంతి కలగాలని, వారి కుటుంబ సభ్యులకు ధైర్యం చేకూరాలని ఆకాంక్షిస్తున్నారు.

## నిజమైన లబ్ధిదారులకు ప్రజా ప్రభుత్వంలో ఇందిరమ్మ ఇండ్లు...









ప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి: ఇరుకుల్ల వీరేశంపెద్దపల్లి మండలం పాలితం, కాసులపల్లి, గోపయ్యపల్లి గ్రామాల్లో శనివారం సీసీ రోడ్లు, డ్రైనేజీలు శంకుస్థాపనలు మరియు ప్రారంభోత్సవాలు చేసిన అనంతరం ఆయా గ్రామాలకు చెందిన లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇండ్ల పట్టాలను అందజేసి ముగ్గులు పోసి భూమి పూజ చేసి పనులు ప్రారంభించిన పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణా రావు ఈ సందర్భంగా మాట్లాడుతూ..తెలంగాణ రాష్ట్రంలో సీఎం రేవంత్ రెడ్డి అధికారంలోకి వచ్చిన తర్వాత సంవత్సర కాలంలోపే 10 సంక్షేమ పథకాలు అమలు చేయడం జరిగింది అన్నారు గత బిఆర్ఎస్ పాలనలో పది సంవత్సరాలు ఈ తెలంగాణ రాష్ట్రం ఎంతో వెనుకకు పోయిందని ఒక ఇల్లు కూడా ఇవ్వలేదని, రైతులకు రుణమాఫీ చేయలేదని వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలలో రైతుల వడ్లు తరుగు పేరిట దోపిడి చేశారే తప్ప అభివృద్ధి ఎక్కడ జరిగిన దాఖలాలు లేవు అన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే రైతులకు ఎన్నికల సమయంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇచ్చిన మాట ప్రకారం రెండు లక్షల రుణమాఫీ చేశారని అన్నారు.. అలాగే తొమ్మిది రోజుల్లోనే రైతన్నల ఖాతాల్లో 9 వేల కోట్ల రూపాయలను రైతు భరోసా ద్వారా పెట్టుబడి సాయాన్ని అందించామని తెలిపారు.ప్రజా ప్రభుత్వం ఏర్పడిన వెంటనే రాష్ట్ర వ్యాప్తంగా 22 వేల 500 కోట్లతో మొదటి విడతలో 4 లక్షల 50 వేల ఇండ్లు మంజూరు చేసిందని, రాబోయే 3 సంవత్సరాలలో మొత్తం 20 లక్షల ఇందిరమ్మ ఇండ్లు నిర్మించాలనేది ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు. నిరుపేదలకు పారదర్శకంగా ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేశామని, రాబోయే 3 సంవత్సరాలలో మరో మూడు విడతలుగా ఇండ్లు ఇస్తామని అన్నారు. రైతన్నలకు 21 వేల కోట్ల రుణమాఫీ ఏకకాలంలో చేశామని తెలిపారు. గత పది సంవత్సరాలు రేషన్ కార్డుల కోసం ఎదురుచూశారు కాంగ్రెస్ ప్రభుత్వ అధికారంలోకి వచ్చిన వెంటనే అర్హులైన వారందరికీ రేషన్ కార్డులు మంజూరు చేయడం జరుగుతుందాని అలాగే 29 రాష్ట్రలలో సన్న బియ్యం ఇచ్చిన ఏకైక ప్రభుత్వం కాంగ్రెస్ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వమేనని పేర్కొన్నారు. రేషన్ కార్డుల ద్వారా నిరుపేదలందరికి సన్నబియ్యం అందించి మూడుపూటలా భోజనం చేసేలా తమ ప్రభుత్వం నిర్ణయం తీసుకుందని పేర్కొన్నారు.సన్న వడ్లకు ప్రభుత్వం రూ. 500 బోనస్ అందిస్తుందని, గతం కంటే ఎక్కువగా పెట్టుబడి సహాయం రైతు భరోసా క్రింద రూ. 12000 ఎకరానికి అందిస్తున్నామని తెలిపారు. మహిళలకు ఆర్టీసీ బస్సులలో ఉచిత ప్రయాణం, ఆరోగ్యశ్రీ పరిధి రూ. 10 లక్షలకు పెంపు, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, రూ. 500 లకు గ్యాస్ సిలిండర్, సన్న రకం బియ్యం సరఫరా వంటి అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నామని తెలిపారు. అర్హులైన ప్రతీ ఒక్కరికీ ఇందిరమ్మ ఇండ్లు ఇచ్చి తీరుతామని హామీ ఇచ్చారు. పెద్దపల్లి జిల్లాకు రూ.38 కోట్లు సన్న వడ్లకు బోనస్ ఇస్తే, కేవలం పెద్దపల్లి నియోజకవర్గ రైతులకు రూ. 31 కోట్లు బోనస్ చెల్లించామని పేర్కొన్నారు. గ్రామాల్లో మౌళిక సదుపాయాల కల్పనకు పెద్ద ఎత్తున నిధులు కేటాయిస్తున్నామని పేర్కొన్నారు. ఈ వేసంగిలో గుంట ఎండకుండా సాగునీరు అందించడం జరిగిందని అన్నారు అలాగే బి. ఆర్. ఎస్ పాలనలో సన్న వడ్లు పండించాలని చెప్పి రైతులను నట్టేట ముంచారని పేర్కొన్నారు రైతులు పండించిన పంటలకు వడ్లు కటింగ్ లేకుండా కొనుగోలు చేసిన ఘనత తమదేనని అలాగే గతంలో ఇసుక, మట్టి అమ్ముకున్న పాలకులు ఉన్నారని ప్రస్తుతం తాము అతి చౌకగా ఇసుకను అందిస్తున్నామని అన్నారు, అలాగే దశలవారీగా ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చడం జరుగుతుందని పేర్కొన్నారు.. సంవత్సర కాలంలోనే ఎన్ని సంక్షేమ పథకాలు గ్రామాల అభివృద్ధితో ముందుకు పోతున్న గ్రామాల ప్రజలు నన్ను ఆదరించి ఎమ్మెల్యేగా గెలిపించినట్లు నేను సూచించిన అభ్యర్థిని జడ్పిటిసి,ఎంపిటిసి, సర్పంచ్ వార్డ్ మెంబర్లుగా గెలిపించాలని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ అధికారులు మరియు వ్యవసాయ మార్కెట్ వైస్ చైర్మన్, డైరక్టర్లు, సింగిల్ విండో డైరెక్టర్లు, మాజీ సర్పంచులు, ఎంపీటీసీలు, కౌన్సిలర్లు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు మరియు యూత్ కాంగ్రెస్ నాయకులు మరియు లబ్ధిదారులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు ప్రమాణాలతో కూడిన విద్య అందేలా కృషి...











ప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి: ఇరుకుల్ల వీరేశం విద్యార్థులకు ప్రమాణాలతో కూడిన విద్య అందేలా కృషి చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. సమీకృత జిల్లా కలెక్టరేట్ లో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష శనివారం విద్యార్థుల ప్రమాణాల పెంపుకు చేపట్టాల్సిన చర్యల పై సంబంధిత అధికారులు, హెడ్ మాస్టర్ లతో రివ్యూ నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, ప్రభుత్వం ఇటీవలే నిర్వహించిన సర్వేలో ప్రభుత్వ పాఠశాలలో చదివే 9వ తరగతి, 10వ విద్యార్థులకు తెలుగు, ఆంగ్లం చదివి అర్థం చేసుకోవడం కేవలం 53 శాతం మాత్రమే చేయగలుగుతున్నారని, భాష అర్థం చేసుకోలేక పోతే మ్యాథ్స్, సైన్స్ వంటి పాఠ్యాంశాలు అర్థం చేసుకోలేరని , దీనిని హెడ్ మాస్టర్ లకు నోట్ చేసుకోవాలని, పిల్లలకు భాష పై కనీస పరిజ్ఞానం పెరిగే విధంగా విస్తృతమైన చర్యలు తీసుకోవాలని అన్నారు. 9వ తరగతి లో 31 శాతం విద్యార్థులకు మాత్రమే బేసిక్ మ్యాథ్స్ బాగా చేస్తున్నారని, రాష్ట్రంలో 40% ఉంటే మన దగ్గర ఇంకా తక్కువ ఉండడం పై కలెక్టర్ అసంతృప్తి వ్యక్తం చేశారు. గణిత ఉపాధ్యాయులతో హెడ్ మాస్టర్ లు ప్రత్యేకంగా సమావేశం నిర్వహించాలని, మన దగ్గర ఉన్న విద్యార్థులకు వినూత్న పద్ధతులలో విద్యాబ్యాసం నేర్పించాలని, ఇదే ఫలితాలు కొనసాగితే ఉపాధ్యాయులు సెలవు పై వెళ్ల వచ్చని కలెక్టర్ తెలిపారు. సైన్స్, సోషల్ సబ్జెక్టులలో కూడా మన దగ్గర 30% విద్యార్థులు మాత్రమే రాణిస్తున్నారని, ఇది చాలా ఆందోళనకరమైన అంశమని అన్నారు. ఎఫ్.ఆర్.ఎస సంబంధించి ఉన్న పెండింగ్ ఇబ్బందులు వారం రోజులలో సెట్ చేసుకోవాలని, వారం రోజులలో 100 శాతం ఎఫ్.ఆర్.ఎస ద్వారా విద్యార్థులు, ఉపాధ్యాయుల హాజరు నమోదు చేయాలని అన్నారు. జిల్లాలోని హైస్కూల్లో 10వ తరగతి విద్యార్థులతో పాటు 6వ తరగతి నుంచి 9వ తరగతి వరకు ప్రతి విద్యార్థి పై శ్రద్ధ పెట్టాలని కలెక్టర్ తెలిపారు. హెడ్ మాస్టర్స్ ఉపాధ్యాయులతో సమన్వయం చేసుకుంటూ సిలబస్ సకాలంలో పూర్తి అయ్యేలా చూడాలని కలెక్టర్ తెలిపారు. స్టాఫ్ మీటింగ్ లలో అకాడమిక్ చర్చలు జరగాలని, ప్రతి నెల 25న పాఠశాలలను ఉపాధ్యాయులతో సమీక్ష నిర్వహించి విద్యార్థులు ప్రగతి సిలబస్ అమలు బోధన అభ్యాస ప్రక్రియపై సమీక్షించాలని అన్నారు.ప్రభుత్వ ఉపాధ్యాయుల ఐచ్చిక సెలవుల జాబితాను విద్యాశాఖ అధికారి కార్యాలయానికి పంపించాలని, హై స్కూల్ మానిటరింగ్ మరింత పెరగాలని అన్నారు.ఈ సమావేశంలో జిల్లా విద్యాశాఖ అధికారి డి.మాధవి, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



## టి యు డబ్ల్యూ జె ఐ జె యు జిల్లా మహాసభలను జయప్రదం చేయాలి

ప్రజా గొంతుక న్యూస్/ మధిర ప్రతినిధి ఇరుగు పుల్లారావువైరా పట్టణంలో ఈ నెల 24న జరగబోయే టి యు డబ్ల్యూ జె ఐ జె యు జిల్లా మహాసభలను జయప్రదం చేయాలని ఆ సంఘం జిల్లా కార్యదర్శి ఏనుగు వెంకటేశ్వరరావు కోరారు. స్థానిక రెడ్డి గార్డెన్ లో జరిగిన జర్నలిస్టుల సమావేశంలో ఆయన మాట్లాడారు. అనేక సంవత్సరాలుగా జర్నలిస్టుల సమస్యలపై టియుడబ్ల్యూజే ఐజేయు ఆధ్వర్యంలో దశలవారీగా పోరాటాలు చేసి జర్నలిస్టుల హక్కులను సాధించామని ఆయన గుర్తు చేశారు. టియు డబ్ల్యూజె పోరాటాల ఫలితంగానే గ్రామీణ ప్రాంత విలేకరులకు అక్రిడేషన్ వచ్చినట్లు ఆయన తెలిపారు. ఈ మహాసభలో జర్నలిస్టుల సమస్యలపై సుదీర్ఘంగా చర్చించి భవిష్యత్తు కార్యాచరణను ప్రకటిస్తామని ఆయన తెలిపారు. ఈనెల 24న వైరాలో జరిగే టియు డబ్ల్యూజే ఐజెయు జిల్లా మహాసభలకు జిల్లా వ్యాప్తంగా జర్నలిస్టులు తరలివచ్చి విజయవంతం చేయాలని ఆయన కోరారు. ఈ మహాసభలకు డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క, రాష్ట్ర మంత్రులు తుమ్మల నాగేశ్వరావు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి వైరా ఎమ్మెల్యే రాందాస్ నాయక్ హాజరు కానున్నారని ఆయన తెలిపారు. ఈ సమావేశంలో సంఘం జిల్లా కమిటీ సభ్యులు పాగి బాలస్వామి టి కె ప్రసన్నన్ కాకరపర్తి శ్రీనివాసరావు కోటేశ్వరరావు మధు రమేష్ ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.



## మెదక్ బిజెపి పార్టీకి భారీ షాక్

### మైనంపల్లి హనుమంతరావు సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరిన పంజా విజయ్ కుమార్

ప్రజాగొంతుక (మెదక్ ప్రతినిధి జూలై 19)మెదక్ నియోజకవర్గం నుంచి బీజేపీ తరఫున పోటీ చేసిన పంజా విజయ్ బీజేపీ ప్రాథమిక సభ్యత్వానికి రాజీనామా చేసి, డీసీసీ అధ్యక్షుడు అంజనేయులు గౌడ్ మరియు తెలంగాణ కాంగ్రెస్ సీనియర్ నాయకుడు మైనంపల్లి హనుమంత్ రావు సమక్షంలో అధికారికంగా కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువ, డైనమిక్ నాయకుడు డాక్టర్ మైనంపల్లి రోహిత్ అన్న నాయకత్వంలో పనిచేసే గొప్ప అవకాశం తనకు లభించినందుకు ఎంతో ఆనందంగా ఉందని తెలిపారు.



## విద్యుత్ ప్రమాదాల నివారణకు ప్రజల సహకరించాలి..

ప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి: ఇరుకుల్ల వీరేశంవిద్యుత్ వినియోగదారులు, ముఖ్యంగా రైతులకు చేయు విన్నపము ఏమనగా, మీ పరిధిలో ప్రమాదభరితంగా ఉన్న వదులుగా ఉన్న విద్యుత్ తీగలు, తక్కువ ఎత్తులో ఉన్న ట్రాన్స్ఫార్మర్ల గద్దెలు , వంగిన స్థంబాలు, రోడ్ పై గుండా తక్కువ ఎత్తులో ఉన్న లైన్ క్రాసింగ్ , తదితర ప్రమాదకరంగా ఉన్నటువంటి వాటిని గమనించిన వెంటనే మీ పరిధిలోని సెక్షన్ ఆఫీసర్ ( అసిస్టెంట్ ఇంజనీర్ ఆపరేషన్ ) లేదా గ్రామ స్థాయిలో ఉండే లైన్ మెన్ కు తెలియజేయాలని పెద్దపల్లి సర్కిల్ సూపెరింటెండింగ్ ఇంజనీర్ వి.గంగాధర్ కోరారు . జీరో ఆక్సిడెంట్ లక్ష్యంలో భాగస్వామ్యులు కావాలని పిలుపునిచ్చారు .

మా దృష్టికి వచ్చిన విద్యుత్ సమస్యలను పరిష్కరిస్తామని తద్వారా విద్యుత్ ప్రమాదాలను నివారించగలుగుతామని స్పష్టం చేశారు. విద్యుత్ ప్రమాదాల నివారణకు ప్రజల సహాయ సహకారాలు కావాలని కోరారు. విద్యుత్ పట్ల అత్యంత జాగ్రత్తగా వ్యవహరించాలని ఎట్టి పరిస్థితుల్లో స్వంతంగా పనులు చేయకూడదని సూచించారు. భారీ వర్షాలు , గాలి దుమారాల వలన విద్యుత్ తీగలు తెగి పడితే వెంటనే సమాచారాన్ని ఏ .ఈ లకు తెలియజేయాలని కోరారు, తడిగా ఉన్న స్థంబాలను ముట్టుకోకూడదని చెప్పారు, ఇంటిలోకి వచ్చే సర్వీస్ వైర్ ఎటువంటి అతుకులు లేకుండా, అలాగే ఇనుప రేకుల గుండ వెళ్లకుండ చూడాలని చెప్పారు . వినియోగదారుల గృహాలలో నాణ్యమైన వైరింగ్ వాడాలని , రైతులు స్విచ్ బోర్డు/మోటార్ స్టార్టర్ ల దగ్గర భద్రత ప్రమాణాలు (ఎర్తింగ్) పాటించాలని కోరారు . పశువుల కాపరులు పశువులను విద్యుత్ ట్రాన్స్ఫార్మర్లు, లైన్ల దగ్గరికి ,వెళ్లకుండా చూడాలని విజ్ఞప్తి చేశారు .

వినియోగదారులకు నాణ్యమైన సేవలు అందించడంలో భాగంగా వారి సహాయ సహకారాలతో మరింత ఉత్తమైన సేవలు అందించడానికి ప్రజల భాగస్వామ్యం కావాలని , విద్యుత్ సమస్యలు తెలపవలసిందిగా కోరుకుంటున్నామని ఈ సందర్భంగా వివరించారు .

ఎటువంటి విద్యుత్ సమస్య తలెత్తిన టీజీనపీడీసీల్ టోల్ ఫ్రీ నెంబర్ 1912 కు సంప్రదించాలని పేర్కొన్నారు.



## ఆయిల్ ఫామ్ సాగు విస్తీర్ణ లక్ష్యాలను కట్టుదిట్టంగా పూర్తి చేయాలి...

ప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి: ఇరుకుల్ల వీరేశంఆయిల్ ఫామ్ సాగు విస్తీర్ణ లక్ష్యాలను కట్టుదిట్టంగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. సమీకృత జిల్లా కలెక్టరేట్ లో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష శనివారం ఆయిల్ ఫామ్ పంట సాగు, ఎరువుల లభ్యత తదితర అంశాల పై సంబంధిత అధికారులతో రివ్యూ నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, జిల్లాలో ఆగస్టు నెలకు సరిపడ్డా ఎరువుల నిల్వలు అందుబాటులో ఉన్నాయని, ఎక్కడా కొరత రాకుండా జాగ్రత్తగా వ్యవహరించాలని కలెక్టర్ తెలిపారు. రైతులు సాగు అవసరాలకు అనుగుణంగా ఎరువులు కొనుగోలు చేయాలని, ముందుగానే స్టాక్ కొనుగోలు చేసి పెట్టుకుంటే వాటి పోషక విలువలు తగ్గిపోతాయని, దీనిపై వ్యవసాయ శాఖ విస్తరణ అధికారుల ద్వారా రైతులకు అవగాహన కల్పించాలని కలెక్టర్ సూచించారు.పెద్దపల్లి జిల్లాలో 2500 ఎకరాలలో ఆయిల్ ఫామ్ మొక్కలు నాటడం లక్ష్యమని, ఇప్పటివరకు మనం 10% లక్ష్యం కూడా పూర్తి చేయలేదని అన్నారు. రాబోయే రబీ సీజన్ లో పెద్ద ఎత్తున రైతులు ఆయిల్ ఫామ్ సాగు చేసేలా చూడాలని, 10 ఎకరాల పైగా ఉన్న ప్రతి రైతు ప్రత్యేకంగా టార్గెట్ చేయాలని అన్నారు. ప్రతి వ్యవసాయ విస్తరణ అధికారి లక్ష్యాలు కేటాయించాలని అన్నారు.ఆయిల్ ఫామ్ మొక్కల తో పాటు, డ్రిప్ ఏర్పాటుకు కూడా రైతుల నుంచి డీడీలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. ఆయిల్ పామ్ సాగుతో వచ్చే ఆదాయం గురించి విస్తృతంగా ప్రచారం చేయాలని అన్నారు. సిద్దిపేట లో నూతన ఫ్యాక్టరీ నిర్మాణం పూర్తయిందని మరో నెల రోజులలో ప్రారంభమవుతుందని అన్నారు. ఆయిల్ పామ్ సాగు మొక్కలు నాటిన తర్వాత డ్రిప్ ఏర్పాటు ఆలస్యం కాకుండా చూడాలని అన్నారు. డ్రిప్ ఇరిగేషన్ వ్యవస్థ ఏర్పాటు వేగంగా జరిగేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. ఆయిల్ పామ్ ప్లాంటేషన్ తో పాటు డ్రిప్ ఏర్పాటుకు సమాంతరంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అధికారులకు తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా ఉద్యానవన శాఖ అధికారి జగన్మోహన్ రెడ్డి, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి బి. శ్రీనివాస్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.